విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 07 అక్టోబరు 2025 8 పేజీలు

న్యాయ వ్యవస్థపై మతదాడులు ప్రమాదకరం

చలసాని అజయ్‌కుమార్

వివరాలు 2 లో ...

స్వచ్ఛతకు పట్టం

-ఎన్టీఆర్ జిల్లాకు 8 అవార్డులు - సీఎం చేతుల మీదుగా ప్రధానం

విశాలాంధ్ర-విజయవాడ: పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు పట్టం కడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛాంధ్ర పురస్కారాలు-2025లో ఎన్‌టీఆర్ జిల్లాకు 8 రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయి. సోమవారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వచ్ఛాంధ్ర పురస్కారాలను విజేతలకు అందజేశారు. మొత్తం 69 రాష్ట్రస్థాయి పురస్కారాల్లో 8 పురస్కారాలు ఎన్‌టీఆర్ జిల్లాకు లభించాయి. ప్రత్యేక కేటగిరీ అవార్డులు (స్వచ్ఛ్ సర్వేక్షణ్)లో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, స్వచ్ఛ కాలనీల విభాగంలో విజయవాడలోని కేపీ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, స్వచ్ఛ ఆసుపత్రుల విభాగంలో విజయవాడ హెచ్‌బీ కాలనీ యూపీహెచ్‌సీ, పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, స్వచ్ఛ అంగన్వాడీలు విభాగంలో కేదారేశ్వరపేట - 3 అంగన్వాడీ కేంద్రం, స్వచ్ఛ బస్ స్టేషన్ల విభాగంలో విజయవాడ బస్ స్టేషన్, స్వచ్ఛ పాఠశాలల కేటగిరీలో విజయవాడ -మిగతా 2 లో ...

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

నేడు బీసీ రిజర్వేషన్లపై రౌండ్ టేబుల్ సమావేశం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జనగణనలో కుల జనగణన చేపట్టాలని, జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు కొత్తపేటలోని జిల్లా సీపీఐ కార్యాలయంలో జిల్లా స్థాయి 'రౌండ్ టేబుల్ సమావేశం' నిర్వహించనున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అజయ్‌కుమార్ మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, ఇతర బీసీ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 143 వెనుకబడిన కులాలు (బీసీలు) ఉన్నప్పటికీ, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు గణనీయంగా తగ్గించడంతో వేల సంఖ్యలో బీసీ ప్రతినిధులు ఎన్నికల హక్కులను కోల్పోయారని విమర్శించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల్లో భాగంగా కులగణన చేపట్టి, ప్రతి వర్గానికి చెందిన జనాభా వివరాలను నిర్ధారించి, దానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడాన్ని ఆయన అభినందించారు. అయితే మన రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు బీసీల హక్కుల గురించి మాట్లాడుతున్నా, -మిగతా 2 లో ...

స్వర్ణాంధ్రలో భాగస్వాములవుదాం

ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఆరోగ్యమే మహా భాగ్యమనే నినాదంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని గనంగా నిర్వహించుకుంటున్నాం అని, మన ఆరోగ్యం మన చేతిలోనే ఉందని, స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కృష్ణా జిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ 2025 కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలం నాగమణి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ -మిగతా 2 లో ...

హరిత గుంటూరు ఆవిష్కృతం కావాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు జిల్లాను పచ్చదనంతో నింపి హరిత గుంటూరును ఆవిష్కృతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. వనం-మనం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. హరిత గుంటూరు జిల్లాలో అన్ని శాఖలు సమష్టిగా, సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యా సంస్థలు, ఇతర కార్యాలయాలు, ఖాళీ స్థలాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలు, వాటిని సాధించిన లక్ష్యాలుపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఉపాధి హామీలో మొక్కలు నాటుటకు కార్యాచరణ సమర్పించాలని అన్నారు. జిల్లా అటవీ అధికారి హిమ శైలజ మాట్లాడుతూ 2,443 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో -మిగతా 2 లో ...

ప్రజల సమస్యలు

పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుంచి వచ్చిన అర్జీదారులు నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 149 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు ఉండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి -మిగతా 2 లో ...

రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం: కేంద్ర మంత్రి

రాష్ట్రంలో కూటమి ప్రభు త్వంతో భవిష్యత్తులో కూడా భారత రిపబ్లిక్ పార్టీ(ఏ) కలిసి పనిచేస్తుందని కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రామదాస్ అత్వాలే తెలిపారు. - 7లో..

(మొదటి పేజీ తరువాయి)

స్వచ్ఛతకు పట్టం

కృష్ణలంకలోని వీఎంఆర్ఆర్ (జి) మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, స్వచ్ఛతా ఎన్‌జీవోలు కేటగిరీలో రైజ్ సంస్థ అవార్డులు సాధించగా ఆయా సంస్థలు, పాలనా యూనిట్ల ప్రతినిధులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులతో పాటు అభినందనలు అందుకున్నారు.

టీమ్ ఎన్టీఆర్ విజేతలకు కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు:

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు ముందడుగు వేస్తూ స్వచ్ఛాంధ్ర పురస్కారాల్లో ఎన్‌టీఆర్ జిల్లాను ముందు వరుసలో నిలిపినందుకు అధికారులు, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. ఈ పురస్కారాలు స్ఫూర్తిగా జిల్లాను మరింత స్వచ్ఛత దిశగా నడిపించాలని ఆయన పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రతలో చేసిన విశేష కృషిని గుర్తించేందుకు, స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగస్వామ్య పక్షాలను కీలకపాత్ర పోషించేలా ప్రోత్సహించేందుకు, సంస్థలు, పాలనా యూనిట్ల మధ్య ఆరోగ్యకర పోటీని ప్రోత్సహించేందుకు, పారిశుద్ధ్యం, పరిశుభ్రతలో అత్యుత్తమ విధానాలు, ఆవిష్కరణల ప్రదర్శనకు, స్వచ్ఛాంధ్రలో ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ పురస్కారాలు దోహదం చేస్తాయన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

మరోవైపు కులగణన చేపట్టడంలో ఆసక్తి చూపకపోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. జనగణనలో కులగణన తప్పనిసరిగా చేపట్టాలని, బీసీ జనాభా ప్రాతిపదికన తెలంగాణ మాదిరిగా స్థానిక సంస్థల్లో సీట్ల కేటాయింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు బీసీ జపం చేస్తూనే మరోవైపు కులగణన చేపట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కుల సాధించుకోవడానికి ఏర్పాటు చేసిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లాలోని బీసీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో వందల కోట్లు వెచ్చించి డ్రెయిన్లు, కాలువలు, రహదారుల పనులు జరుగుతున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని విమర్శించారు. న్యాయమైన, క్రమపద్ధతిలో పనులు జరగడం లేదని విమర్శించారు. చిన్నపాటి వర్షానికే రోడ్లు వరదలను తలపిస్తున్నాయని అన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు పనులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

హరిత గుంటూరు ఆవిష్కృతం కావాలి

ఉన్న జిల్లాలో కేవలం 47.80 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో, 1.90 శాతం మేర మాత్రమే పచ్చదనం ఉందన్నారు. మిషన్ హరిత ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా 2029 సంవత్సరం నాటికి 37 శాతం పచ్చదనం ఉండాలన్నారు. 2025-26 సంవత్సరంలో అన్ని శాఖల సమన్వయంతో 330 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించగా 503 హెక్టార్ల లో మొక్కలు నాటడం జరిగిందన్నారు. 2026-27 సంవత్సరంలో 311 హెక్టార్లలోను, 2027-28 సంవత్సరంలో 335 హెక్టార్లలోను, 2028-29 సంవత్సరంలో 344 హెక్టార్లలోను, 2029-30 సంవత్సరంలో 365 హెక్టార్లలోను పచ్చదనం పెంచుటకు లక్ష్యంగా ఉందన్నారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డీఆర్వో ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, ముఖ్య ప్రణాళిక అధికారి శేష శ్రీ, పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రలో భాగస్వాములవుదాం

డీకె. బాలాజీ అంకితభావంతో ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తి దాయకంగా ముందుకు తీసుకు వెళుతున్నారని అభినందించారు. ప్లాస్టిక్ వాడకం క్యాన్సర్ వ్యాధికి కారణమని, మనం వాడి పడేసిన ప్లాస్టిక్ సంచుల్లోని ఆహారాన్ని ఆవులు తదితర జంతువులు తిని అనారోగ్యం పాలవుతున్నాయన్నారు. గత 11 సంవత్సరాలుగా పరిశుభ్రంగా,సుందరంగా చల్లపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తున్న డాక్టర్లు బిఆర్‌కె. ప్రసాద్, పద్మావతి లు అభినందనీయులన్నారు.చల్లపల్లి గ్రామంలో ఏ వివాహ వేడుక జరిగినా ప్లాస్టిక్ లేకుండా నిర్వహించడంలో వారు చూపుతున్న చొరవ చాలా గొప్పదని కొనియాడారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకం తగ్గించడం అభినందించదగిన విషయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సచివాలయంలో కూడా ప్లాస్టిక్ నీటి సీసాలకు బదులు గాజు సీసాలను వాడుతున్నామన్నారు. ఇటీవల స్వస్థనారీ కార్యక్రమంలో స్క్రీనింగ్ పరీక్షలకు హాజరైనపుడు 13 శాతం మంది మహిళలకు క్యాన్సర్ వ్యాది లక్షణాలుఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 69 రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఆంధ్ర బహుమతుల్లో జిల్లాకు 4 బహుమతులు రావడం, జిల్లా స్థాయిలో 44 బహుమతులు రావడం జిల్లాకే గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత కోసం పాటుపడుతున్న ప్రతి ఒక్కరిని సన్మానించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి తొలిసారిగా వారికి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం చేపట్టిందని, 2047 సంవత్సరం నాటికి స్వర్ణాంధ్ర సంకల్పానికి శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా 10 సూత్రాల పథకాన్ని రూపొందించి స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా ముందుకు వెళుతున్నాం అని, రానున్న 3 నెలల్లో మున్సిపాలిటీల్లో ప్రణాళిక ద్వారా స్వచ్ఛత కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టబోతున్నామన్నారు. స్వచ్ఛత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించాలన్నారు. కూరగాయలకు, మార్కెట్లకు వెళ్ళే సమయంలో జ్యూట్ సంచులను వాడాలని అన్నారు. సామాజిక స్పృహతో ప్రతి ఒక్కరూ పనిచేస్తే సమాజంలో తప్పకుండా మార్పు వస్తుందన్నారు. చల్లపల్లిలో రోల్ మోడల్ గానిలిచిన డాక్టర్లను అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛ నాగాయలంక, స్వచ్ఛ కూచిపూడి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. గతంలో ఇంటి నుండి బయటకు చేతిలో ఒక సంచి తీసుకెళ్ళే వారమని, అవసరమైతే స్టీల్ డబ్బాలను తీసుకెళ్లేవారమని,ఆ అలవాటును మరల ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల 3 శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంకల్పించిరని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే మనచుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అప్పుడే మనకు రోగాలు రాకుండా రోగ నిరోదక శక్తి పెంపొందుతుందన్నారు. అనంతరం స్వచ్ఛత కోసం పాటుపడిన వారిని ఇన్చార్జ్ మంత్రి సుభాష్, జిల్లా కలెక్టర్ బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ నారాయణరావు వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలు, శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత అవార్డు గ్రహీతలు బిఆర్‌కె. ప్రసాద్, సంతనాల జయలక్ష్మి, ఎన్ కృష్ణవేణి, జయంతి వారి అభిప్రాయాలను అందరితో పంచుకున్నారు. అనంతరం అవార్డు గ్రహీతలతో కలిసి గ్రూప్ ఫోటో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ కన్నమనాయుడు, డిప్యూటీ సీఈఓ ఆనంద్‌కుమార్, మచిలీపట్నం, గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, మనోహర్ రావు, నజీర్, మెప్మా పీడీ సాయిబాబు, డిఆర్డీఓ పిడి హరిహరనాథ్, డిఐసి జిఎం. వెంకటరావు, డిపిటిఓ వెంకటేశ్వర్లు, జిల్లా టూరిజం అధికారి రామ్‌లక్ష్మణ్, ఐసిడిఎస్ పిడి రాణి అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

విశాలాంధ్ర, కూచిపూడి : కృష్ణా జిల్లాలోని మొవ్వ మండలం కూచిపూడిలో రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు ఎంపికైన రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ చంద్రమోహనరావు సోమవారం రాత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్రఅవార్డు అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం ద్వారా శాలువా ప్రశంసా పత్రాన్ని ఆయనకు బహుకరించారు ఈ కార్యక్రమంలో రైతు బజార్ సీఈవో మాధవి లత, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, స్వచ్ఛ ఆంధ్ర నిర్వాహకులు పట్టాభి తదితరులు పాల్గొన్నారు రైతు బజార్ ఈవో చంద్రమోహనరావును మొవ్వఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య అభినందించారు.

న్యాయ వ్యవస్థపై మతదాడులు ప్రమాదకరం : చలసాని

విశాలాంధ్ర-విజయవాడ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చాలా దారుణమని న్యాయ వ్యవస్థ పై మత దాడులు జరగటం ప్రమాదకరమని ఐ ఏ ఎల్ జాతీయ కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ తీవ్రంగా సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఖండించారు. భారత లౌకిక దేశంలో వ్యవస్థలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై కోర్టు వాదనలు జరిగే తరుణంలో డయాస్ వద్దకు ఒక వ్యక్తి షూ విసిరే ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది అదుపు చేశారని అన్నారు. ఆ వ్యక్తి షూ విసురుతూ సనాతనాన్ని కించపరిచే వారిని వదిలిపెట్టం అంటూ అరవటంతో ఉద్రిక్తత నెలకొందన్నారు. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసేందుకు వ్యక్తి పై దాడి కాదని దేశ న్యాయ వ్యవస్థ పై దాడి న్యాయస్థానాలు పై దాడులు జరిగే స్థాయికి వీళ్ళ మత రాజకీయాలు దారుణమని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మరోసారి ఇలాంటి చర్యలు పునరాగతం కాకుండా ఆ వ్యక్తులకు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

రెవిన్యూ అర్జీలే అత్యధికం

అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ప్రభుత్వం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అత్యధికంగా రెవిన్యూ సమస్యలకు చెందిన అర్జీలే కావడంతో అధికారులు తలలుపట్టుకుంటున్నారు.రెవిన్యూశాఖలో నెలకొన్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ జి లక్ష్మీశ ఆదేశాలు జారీ చేశారు. పీజీఆర్ఎస్ వస్తున్న అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

అర్జీదారులతో సంబంధిత అధికారి మర్యాదగా ప్రవర్తించాలని, ఎండార్స్మెంట్ తప్పకుండా ఇవ్వాలని చెప్పారు. వ్యవహార శైలి, పరిష్కార విధానం సరిగా లేవన్న అభిప్రాయం అర్జీదారుల నుంచి ఎట్టిపరిస్థితిలోనూ రాకూడదని స్పష్టం చేశారు. రీ ఓపెన్ చేసిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టిసారించి, త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారంలో సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. విజన్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్ క్రియాశీలతకు సమష్టిగా కృషిచేయాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్‌తో పాటు కీలక ప్రగతి సూచికలపై కూడా దృష్టిసారించాలని సూచించారు.

జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 182 అర్జీలు:

జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 182 అర్జీలు అందాయి. ఇందులో రెవెన్యూ విభాగంలో అత్యధికంగా 53, పోలీస్ 36, పురపాలక, పట్టణాభివృద్ధి 24, పంచాయతీరాజ్ 14, రవాణా 10, డీఆర్‌డీఏ 9, ఆరోగ్యశాఖ 6, పౌరసరఫరాలు, విభిన్న ప్రతిభావంతులు, దేవాదాయ శాఖ, విద్యాశాఖ, బ్యాంకులకు సంబంధించిన అర్జీలు మూడు చొప్పున, ఎక్సైజ్, మార్కెటింగ్, సర్వే శాఖలకు సంబంధించిన అర్జీలు రెండు చొప్పున, గనులు, భూగర్భ శాఖ, నీటిపారుదల, గృహ నిర్మాణం, గ్రామీణ నీటిసరఫరా, కార్మిక, ఉపాధి కల్పన, రిజిస్ట్రేషన్ - స్టాంపులు, నైపుణ్యాభివృద్ధి, డ్వామా శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ అందాయి. ఈ అర్జీలను క్షుణ్నంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

బాణాసంచా షాపుల తనిఖీలు

విశాలాంధ్ర-గుడివాడ : బాణాసంచా విక్రయ దుకాణాల తనిఖీలు నిర్వహించి, నేల టపాసులు తయారు చేస్తూ గతంలో కేసులు ఉన్న 20 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తాలుకా ఎస్ఐ ఎన్.చంటిబాబు తెలిపారు. సోమవారం రూరల్ మండలంలోని బాణా సంచా దుకాణాలను రూరల్ ఎస్ఐ చంటిబాబు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు డీఎస్పీ ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో గుడివాడ రూరల్ ఇన్స్పెక్టర్ ఎస్.ఎల్.ఆర్ సోమేశ్వరరావు సూచనలతో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాణాసంచా విక్రయ దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించామన్నారు. బొమ్ములూరు గ్రామంలో గతంలో కేసులు ఉన్నా 20 మందిని ఒక్కొక్కరికి లక్ష చొప్పున 20 మందిని 20 లక్షలకు గుడివాడ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేయించారు. అక్ర మంగా బాణా సంచా విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్ఐ

విశాలాంధ్ర - చల్లపల్లి: ఊరేగింపుల్లో ముందస్తు అనుమతులు లేకుండా ఎవరైనా నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చల్లపల్లి ఎస్ఐ పివిస్వి సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. స్థానిక పోలీస్టేషన్లో సోమవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఊరేగింపుల్లో అనుమతి తీసుకున్న ప్రకారం మైకులు, డిజెలు పెట్టుకోవాలని అలా కాకుండా కొన్ని చోట్ల పరిమితికి మించి డిజెలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఊరేగింపులు ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి పండుగలా జరుపుకోవటంలో తప్పులేదని కానీ డిజేల పేరుతో ఆలజడి సృష్టించటం సరికాదని సూచించారు. మండల పరిధిలోని యార్లగడ్డలో నిబంధలను అతిక్రమించి డిజెలు పట్టిన నిర్వాహకులు, డిజె యజమానులు, అందుకు ఉపయోగించిన ట్రాక్టర్ వారిపై కేసులు కూడా నమోదు చేసినట్లు చెప్పారు. దసరా సందర్భంగా అమ్మవారి ఊరేగింపుల్లో అనుమతించిన మేరకే మైకులు ఏర్పాటుచేసుకుని ఎటువంటి అవరోధాలు, ఆరోపణలకు తావులేకుండా కార్యక్రమాన్ని జరుపుకొని పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ సుబ్రహ్మణ్యం ప్రజలను కోరారు.

చల్లపల్లి మస్జీదు కమిటీకి ఎన్నికలు నిర్వహించాలి

విశాలాంధ్ర- చల్లపల్లి : చల్లపల్లి లోని మస్జీద్-ఏ -మహమ్మా దియ మస్జీద్‌కు పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని గ్రామంలోని పలువురు ముస్లిం పెద్దలు జిల్లా కలెక్టర్,వక్ బోర్డు సిఈ వో లకు వినతి పత్రాలు సమర్పించారు. ప్రతీ రెండు సంవత్సరాలకు ఎన్నిక నిర్వహిం చాల్సి ఉండగా 20 సంవత్సరాల నుండి రాజకీయ పలుకుబడులతో ఎన్నికలు జరగకుండా ఉన్న కమీటి నీ రెన్యువల్ చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కమిటీ గడువు ముగియడం తో ఈ సారైనా ఎన్నిక ద్వారా నూతన కమిటి నియామకం జరపాలని ముస్లిం పెద్దలు కోరాగా ప్రస్తుత కమిటీ అధ్యక్షులు అహంకార ధోరణి ప్రదర్శిస్తున్నారని తెలి పారు. ఎవరైనా తమ మనసులో మాట జమాత్ కి తెలియజేయాలంటే ముందుగా కమిటీకి అర్జీ సమర్పించాలని, కమిటీ అనుమతిస్తేనే మాట్లాడాలని చెబుతున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం తమకు కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారని పేర్కొన్నారు. మస్జీద్ నందు జరిగే కార్యకలాపాలపై జమాత్ కు సరైన సమాచారం ఇవ్వకుండా నియంతలా కమిటీ అధ్యక్షులు వ్యవహరిస్తున్నట్లు వివరిం చారు. ముస్లింల కోరిక మేరకు నూతన పాలక వర్గాన్ని ఎన్నికద్వారా నియమించాలని కోరారు. ప్రస్తుత కమిటీ గడువు ముగిసిపోవడంతో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కలెక్టర్, వక్ బోర్డు సీఈఓ కు వినతి పత్రాలు సమర్పించారు.

జీఎస్టీపై ప్రచారం విస్తృతం చేయాలి : జేసీ నవీన్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో సోమవారం మధ్యాహ్నం మీకోసం కార్యక్రమం అనంతరం జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వస్తుసేవల పన్ను సంస్కరణల ఫలాలను ప్రజలందరూ పొందే విదంగా చూడాలని, గతంలోని దరలను జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన దరలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలపై జిల్లాలో ప్రచార కార్యక్రమాలు విస్తృతం చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కిరాణా సామగ్రా, ఆరోగ్యం, భీమా, దుస్తులు, పాదరక్షలు, ఔషధాలు, స్టేషనరీ, ఎలక్ట్రానిక్, రవాణా, వ్యవసాయ పరికరాలు, రోజువారీ నిత్యావసర వస్తువులు తగ్గించిన జీఎస్టీ ధరలతో తక్కువ ధరకే పొందవచ్చునన్న విషయాన్ని ప్రజలకు వివిధ కార్యక్రమాల ద్వారా వివరించాలని సూచించారు. ట్రాక్టర్, ద్విచక్ర వాహనాల ర్యాలీ లు నిర్వహించి జీఎస్టీ సంస్కరణలపై జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని సంబందిత అధికారులకు సూచించారు. చేపట్టిన కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్దేశించిన ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అధికారులకు తెలిపారు.

స్వచ్ఛ ఎన్జీవోగా మన కోసం మనం ట్రస్ట్

ఇన్ఛార్జి మంత్రి, కలెక్టర్ల చేతులమీదుగా డీఆర్కే దంపతులకు అవార్డు

విశాలాంధ్ర - చల్లపల్లి : స్వచ్ఛ ఎన్జీవోగా చల్లపల్లికి చెందిన మన కోసం మనం ట్రస్ట్ స్వచ్ఛ ఆంధ్ర జిల్లా అవార్డును సాధించింది. మచిలీపట్నంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో జిల్లా ఇన్ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ డికె. బాలాజీల చేతులమీదుగా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ డాక్టర్ పద్మావతి దంపతులు అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి పాల్గొన్నారు. చల్లపల్లి గ్రామంలో స్ఫూర్తివంతంగా స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డిఆర్ కె దంపతులు మన కోసం మనం ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చుచేసి అనేక అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టారు.

తాడంకి పాఠశాలకు స్వచ్ఛాంధ్రా అవార్డు

విశాలాంధ్ర -పమిడిముక్కల: తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వఛ్ఛాంధ్రా కార్యక్రమంలో పాల్గొని పాఠశాల లో వివిధ కార్యక్రమాలు నిర్వహించినందుకు స్వఛ్ఛాంధ్రా పురస్కారం లభించిందని ప్రధానోపాధ్యాయులు వై ఎస్ ఎన్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి నేల మూడవ శనివారం పాఠశాల లో ప్లాస్టిక్ నిషేధం మొక్కలు పెంపకం తడి పొడి చెత్త పై విద్యార్థులకు అవగాహన కల్పించటం పై జిల్లా ఇన్చార్జి మంత్రి వాసింశెట్టి సుభాష్, కలెక్టర్ డికే బాలాజీ చేతులు మీదుగా స్వచ్ఛాంధ్రా అవార్డు అందజేశారని తెలిపారు.

రొమ్ము క్యాన్సర్‌పై గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పింక్ అక్టోబర్ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ సోమ వారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ సత్యన్నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డీఓ స్వాతి, మచిలీపట్నం జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. ఆశాలత తదితరులతో కలిసి రొమ్ము క్యాన్సర్ అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకె. బాలాజీ మాట్లాడుతూ మహిళల్లో అత్యంత సాధారణంగా కనిపించే రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకె.బాలాజీ మహిళలను కోరారు. మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన శస్త్ర చికిత్స, క్యాన్సర్ వ్యాధి నిపుణులచే సోమవారం మరియు గురువారం రోజుల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రోగులను పరీక్షించి రోగనిర్ధారణ పరీక్షలు చేసి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.

రొమ్ము క్యాన్సర్ అవగాహన

విశాలాంధ్ర, మచిలీపట్నం : రొమ్ము క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా చికిత్స అందించడం జరుగుతుందని సూపర్డెంట్ డాక్టర్ ఆశాలత వెల్లడించారు. సోమవారం స్థానిక జి టి జి హెచ్ లో రేడియేషన్ అంకాలజీ విభాగం ద్వారా చికిత్స పొందిన మొట్టమొదటి రొమ్ము క్యాన్సర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ మాట్లాడుతూ చికిత్స పొందిన రోగి ఎన్. విజయ రాణి విజయవాడ లో నివసిస్తూ ఉంటుందని, ఆమెకు రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అవగా ఆమె మా ఆసుపత్రిలో బయాప్సీ చేయించుకుంది,పూర్తి దశ కోసం అవసరమైన అన్ని ఇతర పరిశోధనలు చేయడం జరిగిందన్నారు. ఆమె దశ ప్రకారం, ఆమెకు నియోఅడ్జువాంట్ కీమోథెరపీ ప్రారంభించబడిందన్నారు. ఈనెల 1 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జి టి జి హెచ్ మచిలీపట్నంలో రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమం జరగబోతుందని ఆమె అన్నారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ, ఏ వయస్సు వారైనా, ఎక్కువగా మహిళలు కౌన్సెలింగ్, తదుపరి మూల్యాంకనం , చికిత్సను పరీక్షించడానికి ఓపి వద్ద7 బి ప్రఖ్యాత రేడియేషన్ అంకాలజిస్టులు, నివారణ అంకాలజీ బృందం ద్వారా ఇవ్వబడుతుందని ఆమె అన్నారు. కృష్ణా జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. 40 ఏళ్లలోపు రొమ్ము అల్ట్రాసౌండ్, 40 ఏళ్లు పైబడిన వారికి మామోగ్రామ్ చేయబడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ నిరంజన్, డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-ఘంటసాల : మండల కేంద్రమైన ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో 8 వ పోషణపై అంగన్వాడి పై సూపర్వైజర్లకు, అంగన్వాడీ కార్యకర్తలకు మొవ్వ సి డి పి ఒ ప్రసన్న విశ్వనాథ్ 6నెలల నుండి 2.5 సంవత్సరం చంటి పిల్లలు తీసుకోవలసిన "అనుబంధ ఆహరం యొక్క ప్రాముఖ్యత తయారీ విధానం పై శిక్షణా కార్యక్రమము నిర్వహించారు .ఆమె మాట్లాడుతూ తల్లి పాలతో పాటు వేరొక ఆహారాన్ని చిన్న పిల్లలకు పరిచయం చేసే అనుబంధ ఆహరం పిల్లల ఎదుగుదలకు ముఖ్యమైన దశలో అనుబంధ ఆహరం ఇచ్చి పోషకాలను అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చు, అనుబంధ ఆహారాలు శారీరక ఎదుగుదలకు, జీర్ణవ్యవస్థకు శిక్షణ ఇవ్వడం, ఆహార అలవాట్లను పెంపొందించడం లో తోడ్పడతాయని తెలిపారు. కే వి కే ఘంటసాల సమన్వయ కర్త డా సుధారాణి, ఐ సి డి ఎస్ రమా నాగమణి, డా. రేవతి, డా వెంకట లక్ష్మి, డా నవీన్, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త కృష్ణ వేణి, గ్రామ సర్పంచ్ .బి. వెంకటేశ్వరమ్మ, , ఘంటసాల మండల అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగరాదు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : దసరా ఉత్సవాలు ముగిసినప్పటికీ శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి ఆలయానికి వస్తున్న యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ సోమవారం కెనాల్ రోడ్, వినాయకుని గుడి, శనీశ్వరాలయం, కృష్ణవేణి ఘాట్, సీతమ్మ పాదాలు, పున్నమిఘాట్, హెచ్‌బి కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అయిపోయినప్పటికీ నగరానికి వచ్చే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వీఎంసీ కల్పించే సౌకర్యాల్లో ఏ లోపం ఉండరాదన్నారు. అనంతరం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్‌లో ఉన్న హెచ్‌బి కాలనీలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అన్న క్యాంటీన్‌లో ఏవిధమైన మరమ్మతులు ఉండరాదని, ఏవైనా ఉంటే తక్షణం 15 నిమిషాల్లో వాటిని సరి చేయాలన్నారు. అన్న క్యాంటీన్లకు వచ్చేవారికి ఏ ఇబ్బంది కలగకూడదని, క్యాంటీన్ నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు అన్న క్యాంటీన్‌ను పర్యవేక్షిస్తూ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులని ఆదేశించారు.

పీజీఆర్ఎస్ నిర్వహణపై ఆకస్మిక తనఖీ చేయాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా ఆదేశాల మేరకు నగరంలోని జోనల్ కార్యాలయాలు, సచివాలయాల్లో ఆకస్మికంగా తనఖీ నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుండి అధికారులు స్వీకరిస్తున్న దరఖాస్తులు, వాటికి చూపుతున్న పరిష్కారం, ప్రజలతో వాళ్ళు వ్యవహరిస్తున్న తీరు వంటి అంశాలపై ఈ కమిటీ పరిశీలించాలని అన్నారు. స్థానిక నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో, సచివాయాల్లో సోమవారం కమిషనర్ విసి ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో స్వీకరించే ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించాలని, ప్రజలకు ఏ సమస్య రానివ్వకుండా అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తమ తమ పరిధిలోని ప్రాంతాలన్నీ పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని, స్వీకరించిన ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో స్వీకరించిన సమస్యను ఫిర్యాదునీదారుల వద్దకు వెళ్లి పూర్తి స్థాయిలో పరిశీలించి మరలా పునరావృతం కాకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ డా.చంద్రశేఖర్, సీఈ శ్రీనాథ్‌రెడ్డి, అమృత్ జేడీ డా.లత, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, ఎస్ఈ సత్యకుమారి, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్, ఆర్ఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రైనేజీల అభివృద్ధిపై దృష్టి పెట్టండి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ పట్టణ పరిధిలోని అంతర్గత డ్రైనేజీల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శివారు కాలనీలైన ధనియాలపేట, వాంబే కాలనీ, న్యూ ఇందిరానగర్ కాలనీల్లో రూ.10 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పై అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో శానిటేషన్ మెరుగుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో గుడివాడ సుందరీకరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో గుడివాడ ఆర్డీవో బాల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎం.ఈ ప్రసాద్, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మున్సిపల్ డి.ఇ లు శివాజీ, సతీష్‌చంద్ర పాల్గొన్నారు.

సీఎంఆర్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పెడన: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద చెన్నూరు గ్రామానికి చెందిన ఇద్దరికీ చెక్కులను ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఇచ్చారు. పెడన పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెడన జడ్పిటిసి అర్జా వెంకటనగేష్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్,యర్రం శెట్టి దేవేంద్ర ప్రసాద్ పంద్రాజు హరిబాబు పంద్రాజు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

లెక్కకు మించిన బెల్ట్ షాపులు

విశాలాంధ్ర-కూచిపూడి : ఫోటోలో కనపడేది లైసెన్స్ మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్ అనుకుంటే తప్పులో కాలేసినట్లే.. ఒక గ్రామంలో నిర్వహిస్తున్న అనధికార మద్యం (బెల్ట్) షాపు మొవ్వ మండలంలో 21 గ్రామాలలో ప్రభుత్వ లైసెన్సు పొంది అధికారయుతంగా నాలుగు మద్యం దుకాణాలే కొనసాగుతుండగా అనధికార మద్యం షాపులు (బెల్టు దుకాణాలు)లెక్కకుమించి విచ్చలవిడిగా కొనసాగుతుండటంఇటీవల పరిపాటిగా మారింది. ఎమ్మార్పీ ధరకంటే అధికధరలకు ఈ అనధికార షాపులలో విక్రయిస్తున్నట్లుసమాచారం కోడైకూస్తోంది. ఒకవేల బెల్ట్ షాపులు గురించి అటు ఎక్సైజ్ ఇటు పోలీస్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వివరణ అడిగితే బెల్ట్ షాపులు ఎక్కడున్నాయో చెప్పండని అధికారులువిలేకరులనే ఎదురు ప్రశ్నించడం కొస మెరుపు!!!

రైతులకు పంటలపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మొవ్వ మండలం కాజలో సోమవారం రైతులకు వ్యవసాయంలో తాజాగావస్తున్నసాంకేతిక మార్పులు, లాభసాటి వ్యవసాయంపై బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు వివరించారు. సందర్భంగా పంట పొలాలకు వెళ్లి రైతులతో మాట్లాడి వ్యవసాయంపై తమకు తెలియని విషయాలను రైతులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక వ్యవసాయసహకార పరపతిసంఘం పరిసరాలలో రంగవల్లులతో గ్రామ స్వరూపాన్ని, గ్రామాలలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే పంటలకు సంబంధించినఅంశాలను ఆకర్షణీయంగా అందంగా చిత్రీకరించారు. రైతులకు గ్రామము మరియు వ్యవసాయ భూముల విస్తరణ, గ్రామ పటం, సీజనల్ క్యాలెండర్, మొబిలిటీమ్యాప్, ట్రెంట్రెండ్.... ఇలా గ్రామానికి సంబంధించిన వివిధ అంశాలను చిత్రాలతో వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సుధారాణి గ్రామీణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలోకవికిశావేత్తలు డాక్టర్ రేవతి, డాక్టర్.వెంకటలక్ష్మీ రైతులు, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు

ప్రజా ప్రయోజనాలను కాపాడటమే ముఖ్య ఉద్దేశం

విశాలాంధ్ర-పెడన : పార్టీలకతీతంగా ప్రజాప్రయోజనాలను కాపాడటమే ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. పట్టణంలోని దేవాంగ కళ్యాణ మండపంలో కలంకారి క్లస్టర్ కు భూముల కేటాయింపును వైసిపి కౌన్సిలర్లు వ్యతిరేకించిన నేపథ్యంలో బళ్ల ప్రసాద్ అధ్యక్షతన భవిష్యత్ కార్యాచరణ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలంకారి క్లస్టర్ భూములు కేటాయింపు బదలాయింపు విషయంలో మున్సిపల్ ఎజెండాలో పెడితే కౌన్సిల్ తిరస్కరించడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ హయ్యాం (హన్ను), తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా. మునీశ్వరరావు, కట్టా. హేమ సుందర మూర్తి, 12 వ వార్డు కౌన్సిలర్ మట్టా. శివ పావని, 1 వ వార్డు కౌన్సిలర్ బళ్ళ. కుమారి తదితరులు పాల్గొన్నారు.

మా భూముల సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర-గన్నవరం : ఎలుకపాడు అసైన్మెంట్ భూముల సమస్యలను పరిష్కరించాలని 25వ రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు గత 25 రోజులుగా మండలంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దీక్షలు చేస్తున్న ప్రభుత్వం గాని ప్రభుత్వ అధికారులు కానీ ఈ సమస్యను పరిష్కరించాలని ఆ దశగాపనిచేయటం లేదు మా సమస్యను పరిష్కరించండి మహాప్రభూ అని కాళ్ళ వేళ్ళ పడి బతిమిలాడుకుని అడుగుతుంటే వాళ్లు మా దగ్గర మీ భూమి యొక్క సమాచారం లేదు సమాచారం వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని చెప్పి మూడు నెలలుగా ఇదే మాట చెబు తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుకపాడు అసైన్మెంట్ భూ కమిటీ సభ్యులు పి.సుగుణరావు, శ్రీకామణి పుష్పనాదం, కే దేవదాసు, సిహెచ్ సాంబయ్య, సుగుణ జైమాత, బుజ్జి, దమయంతి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కరపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ సత్యన్నారాయణ, వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్. పద్మావతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి. శివరాంప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి జి. మోహన్ రావు, బందరు ఆర్డీఓ స్వాతి కలిసి ఖరీఫ్ సీజన్ 2025-26 సంవత్సరానికి సంబంధించి రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కరపత్రిక ను ఆవిష్కరించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి తమ పంటకు మద్దతు ధర పొందాలని రైతులను కలెక్టర్ కోరారు. సాధారణ ధాన్యం రకం ఒక క్వింటాలుకు 2,369 రూపాయలు, అదేవిధంగా 75 కేజీలకు 1,792, ఏ గ్రేడ్ ధాన్యంరకం ఒక క్వింటాలుకు 2,389 రూపాయలు, అదేవిధంగా 75 కేజీలకు 1,777 పొందాలని రైతులను కోరారు. దీనితో పాటు గోనె సంచులు, లేబర్, రవాణా చార్జీల సైతం రైతులు జిల్లా కంట్రోల్ రూం నెం. 8247693551 లేదా టోల్ ఫ్రీ నెం. 1967ను సంప్రదించవచ్చని తెలిపారు.

జీఎస్టీపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించండి

విశాలాంధ్ర, విస్సన్నపేట : కేంద్రప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుపై తీసుకున్న నిర్ణయం, తద్వారా ప్రజలకు ఒనగూరే లాభాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంపొందించాలని విస్సన్నపేట ఎమ్పీవో శంకర్రావు తెలిపారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపిక చేసిన సచివాలయ ఉద్యోగులను సూపర్ జీఎస్టీ ఛాంపియన్లుగా ఎంపిక చేశామని వీరి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించటం, ధర తగ్గింపు విధానం అమలయ్యేలా చూడటం తదితరాలను చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం సూపర్ ఛాంపియన్లతో కలిసి ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, ఎమ్పీవో శంకర్రావు, పలు పంచాయతీల కార్యదర్శులు కలిసి దుకాణాలను పరిశీలించి, ధర వ్యత్యాసంపై పరిశీలన చేశారు.

స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

విశాలాంధ్ర, కూచిపూడి : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన "స్వచ్ఛ ఆంధ్ర"అవార్డు ప్రధాన ఉత్సవాలలో భాగంగా కృష్ణా జిల్లా స్థాయిలో ఎంపికైన పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండలం కాజ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ ఎం భాగ్యలక్ష్మి సోమవారం సాయంత్రం కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, నోడల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులుగా సేవకుమార్ ఎన్నిక

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) గుంటూరు శాఖకు స్థానిక జీఎంఏ హాల్లో నిర్వహించిన 2025-26 కార్యవర్గం ఎన్నికలలో అధ్యక్షులుగా డాక్టర్ టి.సేవకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎం.శివప్రసాద్, కార్యదర్శిగా డాక్టర్ బి.సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా చిలకా శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మరో 25 మంది ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ టి.సేవకుమార్ 2004లో ఐఎంఏ గుంటూరు శాఖలో సభ్యత్వం పొంది, శాఖలో అంచెలంచెలుగా కింది అన్ని పదవులు నిర్వహించి ఇప్పుడు అధ్యక్ష పదవి అందుకున్నారు. ఐఎంఏ కార్యక్రమాలలో క్రియాశీలకంగా ఉన్న డాక్టర్ టి.సేవకుమార్ గతంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీలో..ఐఎంఏ వివిధ స్కీములలో పని చేశారు. ప్రస్తుతం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా వ్యవహరిస్తున్నారు. గుంటూరు వైద్య కళాశాల నుండి ఎంబిబిఎస్ పట్టా పొందిన డాక్టర్ టి.సేవకుమార్, 1996లో బ్రాడీపేటలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ (ఎస్‌హెచ్‌ఓ)ను స్థాపించి నాటి నుండి నేటి వరకు ఉచిత వైద్య సలహాలు, అతి తక్కువ ఖర్చుకి అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు అందిస్తున్నారు. రాష్ట్రంలో జనరిక్ మందులపై ప్రజలలో శాస్త్రీయ అవగాహన కల్పించడంలోనూ.. జనరిక్ ఫార్మసీల ఏర్పాటులోనూ కీలకపాత్ర పోషించారు. వైద్య, ఆరోగ్య అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు 12 సంవత్సరాల పాటు 'హెల్త్ హెల్ప్' మాస పత్రికను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘంలో సభ్యుడైన డాక్టర్ టి.సేవకుమార్, వివిధ పత్రికల్లో వైద్య, ఆరోగ్య, విద్య, రాజకీయ అంశాలపై అనేక వ్యాసాలు రాశారు. 2020లో స్వయంగా ఎస్‌హెచ్‌ఓ ఏపీ-టీవీ-యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించి, వీడియోల ద్వారా వివిధ రంగాలలో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ సేవకుమార్‌ను ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్, మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.కిషోర్, ఐఎంఎ. సీజీపీ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఎం. ఫణికుమార్, ఎన్నికల నిర్వహణ అధికారి డాక్టర్ చేబ్రోలు విశ్వేశ్వరరావు, ప్రస్తుత ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు, ఉపాధ్యక్షులు డాక్టర్ డి.అమర లింగేశ్వరరావు అభినందించారు. తనను ఎన్నుకున్న వైద్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని 13వ వార్డులో సోమవారం మెయిన్‌డ్రైవ్/స్పెషల్ శానిటేషన్ పనులు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీరామ అప్పలనాయుడు, ఛైర్‌పర్సన్ రాధిక శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెయిన్ డ్రైన్‌లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగింపజేసి, పారిశుద్ధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ ముప్పా ఏసుబాబు, టౌన్‌ప్లానింగ్ అధికారి సాంబశివరావు, మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్ సుజాత, సచివాలయ సిబ్బంది, వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్

విశాలాంధ్ర-తెనాలి: కఠెవరంలో గతంలో క్షయ వ్యాధికి చికిత్స తీసుకున్న వ్యాధిగ్రస్తులకు ఎయిమ్స్ జూనియర్ రెసిడెంట్ డాక్టర్ విగ్నేష్ స్క్రీనింగ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారికి రోగనిరోధక శక్తి లోపించడం వలన మరల ఆ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, గతంలో రెండు సంవత్సరాల నుండి మందులు వాడిన క్షయ వ్యాధిగ్రస్తులకు మరల స్క్రీనింగ్ చేయడం జరుగుతుందన్నారు. సెంట్రల్ టిబి డివిజన్ వారి గైడ్‌లైన్స్ ప్రకారం క్షయ వ్యాధికి చికిత్స పూర్తి చేసిన తరువాత ప్రతి ఆరునెలలకు క్షయ వ్యాధిగ్రస్తులకు రెండు సంవత్సరాల పాటు స్క్రీనింగ్ చేయాలని చెప్పారు. అందులో భాగంగా గత మూడు రోజుల నుండి తెనాలి, పరిసరప్రాంతాలలో పాత క్షయ వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్ చేస్తారన్నారు. కార్యక్రమంలో తెనాలి టిబి యూనిట్ సూపర్‌వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్, హెచ్.వి. ఝాన్సీలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జనరంజకంగా 'గయోపాఖ్యానం, భక్త సిద్ధప్ప' పౌరాణిక నాటకాలు ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం, సృజనాత్మక, భాషా సాంస్కృతిక శాఖ విజయవాడ వారి సహాయ సహకారాలతో శ్రీ కోదండరామ నాట్యమండలి వారితో గుంటూరు జిల్లా తాడికొండ మండలం, కంతేరు గ్రామం నందు 'గయోపాఖ్యానము, భక్త సిద్ధప్ప' పౌరాణిక నాటకములు జన రంజకంగా ప్రదర్శించారు. ఇందులో గుర్రపుశాల శ్రీనివాసరావు, ఉల్లంగుల బ్రహ్మయ్య, అద్దంకి బసవయ్య, పత్తేపురపు సాంబయ్య, రామిశెట్టి పెద్దన్న, సంధ్యాల పాపిరెడ్డి, సుధా బ్రహ్మయ్య, చిన్ను నాగేశ్వరరావు, దుర్గి సుబ్బారావు, సూధా సత్యనారాయణ, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, తుమ్మూరు వసంత రెడ్డి, సత్యనారాయణ, వెంకటరెడ్డి, ఆదాము, పిచ్చయ్య, లక్ష్మీనారాయణ, తదితర కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. తమ గానామృతంతో ప్రేక్షకుల మన్ననలు పొంది ప్రజలను ఓలలాడించారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వడ్డెరలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వడ్డెర యువ చైతన్యం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తురక రామారావు కోరారు. సోమవారం సాయంత్రం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. వడ్డెర యువ చైతన్యం రాష్ట్ర అధ్యక్షుడు కుంచాల కృష్ణ కిషోర్ మాట్లాడుతూ భవిష్యత్‌లో రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా నిరంతరం శాంతియుత ఉద్యమాలకు రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిస్తున్నామని, 18 నెలలు గడిచిన నేటికీ వడ్డెరలకు ఇచ్చిన హామీ అమలు ఊసే లేదన్నారు. శీతాకాల సమావేశాల్లో అసెంబ్లీలో తీర్మానం చేసే విధంగా చట్టం తీసుకురావాలని, ఆ బిల్లు పాస్ చేసి పార్లమెంట్‌కి పంపించాలని, అలా జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెరలంతా ఉద్యమబాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్లపు శ్రీను, మల్లె శ్రీనివాస్, వేముల వెంకటేష్, మీనిగ ఆంజనేయులు, వేముల పూర్ణ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డిపో ఏర్పాటు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి : చినకాకాని గ్రామ ఎస్సీ కాలనీలో రేషన్ డిపో ఏర్పాటు చేయాలని గ్రామ సీపీఐ నాయకులు, ప్రజలు సంయుక్తంగా మండల తహశీల్దారు కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో మూడు రేషన్ డిపోలు ఉన్నప్పటికీ అవన్నీ గ్రామం రెండవ వైపునే ఉండటంతో ఎస్సీ, బీసీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన దాదాపు వెయ్యి రేషన్ కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ప్రతి నెలా రేషన్ సరుకులు తీసుకునేందుకు మహిళలు, వృద్ధులు సుమారు కిలోమీటర్నర దూరం నడిచి వెళ్లాల్సి వస్తోందని, తిరిగి భారమైన సరుకులు మోసుకొని రావడం చాలా కష్టమైపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, గ్రామంలో ఏర్పాటు చేయనున్న కొత్త రేషన్ డిపోను ఎస్సీ కాలనీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు. ప్రజల విన్నపాన్ని అధికారులు సానుకూలంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని గ్రామ సీపీఐ నాయకులు కోరుతూ త్వరితగతిన పరిష్కారం లభిస్తే పేద ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని తెలిపారు. వినతిపత్రాన్ని అందించిన వారిలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి కటారి జేసుదాస్, సీనియర్ నాయకులు కటారి జోజి వినతిపత్రాన్ని అందజేశారు.

ఆక్రమణ చెరలో ముస్లిం స్మశానం

విశాలాంధ్ర-తాడికొండ : లాం గ్రామ శివారు తాతిరెడ్డి పాలెంకు చెందిన ముస్లిం స్మశానం ఆక్రమణకు గురౌతుంది. సర్వే నెంబర్ 199/ఏలో ఆక్రమణలు జరుగుతున్న రెవెన్యూ, వక్ఫ్ బోర్డు అధికారులు స్పందించడం లేదు. గ్రామానికి చెందిన ఓ టీడీపీ నాయకుడు స్మశానం స్థలాన్ని లీజుకు తీసుకొని అక్కడ బ్రిక్స్ పరిశ్రమ పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నాడు. ఈపాటికి అక్కడ ప్లాట్ ఫామ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. పరిశ్రమను పెట్టేందుకు సిద్ధపడ్డాడు. ముస్లిం స్మశానంను ఆక్రమించి బ్రిక్స్ పరిశ్రమ పెట్టడం ఏమిటని గ్రామస్తులు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక తహశీల్దార్ మెహర్ కుమార్‌ను వివరణ కోరగా విషయం తమ దృష్టికి రాలేదని విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ మస్తాన్‌ను సంప్రదించగా తమ రికార్డుల ప్రకారం ఆ భూమి ఉన్నదో లేదో చూసుకొని స్పందిస్తామని విశాలాంధ్రకు తెలిపారు.

వీకెహెచ్ఐటీలో 'పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా ఎనాలసిస్'పై వర్క్‌షాప్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులకు వర్క్ షాప్స్(కార్యశాల)ల ద్వారా విద్యార్థులలో కొత్త విషయాలు నేరుగా తెలుసుకునే అవకాశాలు ఏర్పడతాయని, తద్వారా వారు మరింతగా రాణించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని కల్లం హరినాద్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డైరెక్టర్ డాక్టర్ ఉమా శంకర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక చౌడవరం కల్లం హరినాథ్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎ) సీఎస్సీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎక్సెల్ ఆర్ ఎడ్యుటెక్ సంస్థ సహకారంతో 'ఎక్స్పో రైటరీ డేటా ఎనాలసిస్ విత్ పైథాన్' అంశంపై తొమ్మిది రోజుల వర్క్‌షాప్ కళాశాల సమావేశ మందిరంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎస్సీ విభాగాధిపతి రాజీవ్ జట్లన్ మాట్లాడుతూ పైథాన్ ప్రోగ్రామింగ్ భాషపై పూర్తి ఆధిపత్యం చెలాయించడంతో పాటు డేటా సైన్స్ రంగంలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించే స్థాయికి ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. ఎక్సెల్ ఆర్ ఎడ్యుటెక్ ప్రతినిధి లక్ష్మణ్ అధ్యాపకులు డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, చుక్క సామ్సన్, కె.నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్ఓసీ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు సోమవారం బాధితులకు అందజేశారు. ఎన్‌సీసీ రోడ్డుకు చెందిన కొండా శ్రీనుకు రూ.2 లక్షలు, బాపూజీ నగర్‌కు చెందిన నాగేళ్ల మణికంఠకు రూ. 1.20 లక్షలు విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) చెక్కులను అందజేశారు. ఎల్ఓసీ చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, రాష్ట్ర పద్మశాలీయ సాధికార కమిటీ సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ, 24వ వార్డు అధ్యక్షులు గంజి చంద్రశేఖర్, శ్రీలక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గుంటి నాగరాజు, వడిశ నరేష్, నక్కా రాజశేఖర్, కనకరాజు, ఏసుబాబు, పిన్నిబోయిన నరేంద్ర, వెలుగోటు అన్నపూర్ణమ్మ, దామర్ల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

నిర్మలలో ఎం ఫార్మసీ తుది ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆత్మకూరులో గల నిర్మల ఫార్మసీ కళాశాల(స్వయంప్రతిపత్తి)లో ఎం.ఫార్మసీ సెకండ్ సెమిస్టర్(2024-25) తుది పరీక్షల ఫలితాలను సోమవారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి కళాశాల ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ప్రతిభను అభినందించారు. పరీక్షా విభాగం అధ్యాపక బృందం కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. స్వయంప్రతిపత్తి హోదాతో కళాశాల ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులు విద్యలో మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసంలోనూ ముందంజలో ఉండాలని సూచించారు. ఉన్నత విద్యా ప్రమాణాలను కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కళాశాల కట్టుబడి ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ నరేష్ బాబు రేఖా, అసిస్టెంట్ కంట్రోలర్ షేక్ సుభాని, పీజీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మయ్య, హెచ్ఓడీలు డాక్టర్ జి.స్వప్న(ఫార్మాస్యూటికల్ అనాలిసిస్), డాక్టర్ యు.స్పందన(డీన్ అకడెమిక్స్), డాక్టర్ షేక్ ఫైజాన్ అలీ(ఫార్మకాలజీ అండ్ ఫార్మసీ ప్రాక్టీస్), డాక్టర్ నాగరాజు (ఫార్మాస్యూటికల్ రెగ్యులేటరీ అఫైర్స్) తదితరులు పాల్గొన్నారు. ఎం.ఫార్మసీ పరీక్షల్లో విద్యార్థులు విశిష్ట ఫలితాలు సాధించారు. విభాగాలవారీగా ఉత్తీర్ణత శాతం ఇలా ఉంది. ఫార్మస్యూటిక్స్ - 94.1 శాతం, ఫార్మకాలజీ - 86.6 శాతం, డ్రగ్ రెగ్యులేటరీ అఫైర్స్ - 76.4 శాతం, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ - 94.1 శాతం ఫలితాలను కళాశాల స్వయంప్రతిపత్తి పరీక్షల అధికారిక వెబ్‌సైట్ https://ncpaexamresults.inలో చూడవచ్చని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాల నిర్వాహకులు, అధ్యాపకులు అభినందించారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వినుకొండ: విద్యుత్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13న చలో విజయవాడ, 15నుండి నిరవధిక సమ్మెకు ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని పల్నాడు జిల్లా కాంట్రాక్ట్ వర్కర్ల జేఏసీ జిల్లా నాయకులు పి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని విద్యుత్ రెవిన్యూ ఆఫీసు ఎదుట గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ. కాంట్రాక్టు వర్కర్లను డిపార్ట్మెంట్లోనే రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 2022 పిఆర్సి ఒప్పందం ప్రకారం 17 నెలల ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని, జేఎల్ఎం గ్రేడ్ 2 లకు ఏపీఎస్సీబీ సర్వీసు రూల్స్ వర్తించాలని, వారికి ప్రమోషన్స్ కల్పించాలని, విద్యుత్ శాఖ మంత్రి, ప్రభుత్వ పెద్దలకు, యాజమాన్యానికి పలుదపాలుగా వినతి పత్రాలు ఇచ్చిన నేటికీ పరిష్కారం కాలేదు. గత్యంతరంలేని పరిస్థితిల్లో రాష్ట్ర కమిటీలో చర్చించి సమ్మెకు వెళ్లాలని నిర్ణయించారు. భవిష్యత్తులో విద్యుత్ అంతరాయం ఏర్పడితే మా బాధ్యత కాదని తెలిపారు. విద్యుత్ కార్మికులు చేసే పోరాటానికి ఏఐటీయూసీ నాయకులు బూదాల శీను సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాషా, భాస్కర్, బ్రహ్మం, వెంకన్న పాల్గొన్నారు.

జడ్పీ విద్యార్థినికి సత్కారం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని బండారు రవళి సెప్టెంబర్ 25 నుండి 28 వరకు తమిళనాడులో జరిగిన జాతీయ పోటీలలో పాల్గొని థర్డ్ ప్లేస్ సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు బి.శైలజ కుమారి చేతుల మీదగా రవళిని ఘనంగా సత్కరించారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్. రూత్ మేరీ, కే. రేణుక, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు భువనేశ్వరి, సిహెచ్ చంద్రశేఖర్, వి.కోటేశ్వరరావు పాల్గొని క్రీడాకారునికి అభినందనలు తెలిపారు.

8,9 తేదీల్లో మండల స్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 8,9 తేదీలలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు బీఎం సుభాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు మండల స్థాయిలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్, చెస్, అథ్లెటిక్స్, యోగ వంటి క్రీడలు నిర్వహిస్తారని అన్నారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పీహెచ్సీని సందర్శించిన అధికారి

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ సోమవారం దాచేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఓపీతో పాటు రక్త పరీక్షలు చేసే లేబొరేటరీని పరిశీలించారు. జ్వరంతో ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరి నుంచి రక్త నమూనాలు సేకరించాలని కోరారు. ఎంపీ హెచ్ఈఓ పట్టాభి, హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మయ్య, సరస్వతి, లలితకుమారితో పాటు సిబ్బంది ఉన్నారు.

అవార్డుకు ఎంపికైన జెడ్పీ విద్యార్థులు

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర బెస్ట్ ప్లేయర్స్ అవార్డుకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు బీఎం సుభాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3 నుంచి అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీల్లో జిల్లా తరపున ఆడుతున్న స్కూల్ విద్యార్థులు జి.సాయిచైతన్య, సిహెచ్ అపర్ణలు రాష్ట్ర బెస్ట్ ప్లేయర్స్ అవార్డుకు ఎంపికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని తెలి పారు. రాష్ట్ర బెస్ట్ ప్లేయర్స్ అవార్డుకు ఎంపికైన విద్యార్థులను, అందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్యను ప్రధానోపాధ్యాయులు సుభాని, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ యిట్టె ఏడుకొండలు తదితరులు అభినందించారు.

వైసీపీ శ్రేణులపై వ్యక్తిగత దూషణలు తగదు..

ఎం.ఎన్.ప్రసాద్

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ అనుబంధ సంఘం న్యాయవాదులు వైసీపీ నేతలపై, కార్యకర్తలపై వ్యక్తి గత దూషణలు చేయడం సరైంది కాదని సీనియర్ న్యాయవాది, పల్నాడు జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి ఎం.ఎన్ .ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. సోమవారం వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి పగడాల వెంకటరా మిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమ్మి రెడ్డి అంజిరెడ్డి, ఐదు మండలాల వైసిపి కన్వీనర్లతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నియోజక వర్గంలో చెరువులన్నీ చేపల చెరువులుగా మారి అన్యాక్రాంతమై సొసైటీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారని, అయితే దీనిపై టిడిపి నేతలు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూష ణలు చేయడం విచారకరమన్నారు. ఎంత ఆవేశ భరితంగా మాట్లాడినా భయపడరని అన్నారు. కాగా కొప్పుకొండ భూములపై 2014 నుండి 2019 వరకు కొన్ని ప్రజా సంఘాలు ఆందోళన చేశారని, అనంతరం వైసిపి ప్రభుత్వ హయాంలో ఆ భూము లపై విచారణ చేపట్టారని, 126 ఎకరాల్లో 66 ఎకరాలు ఆక్రమణలకు గురైనట్లు గుర్తించారని, అలాగే ఆ చెరువుల్లో కోడి వ్యర్థాలు వేస్తుంటే మంచి నీరు కలుషితమవుతున్న కారణంగా ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు దానిని నిరోధించారని ఎం.ఎన్. ఈ సందర్భంగా పేర్కొన్నారు. పట్టణంలోని ఏ. బి.ఎం. ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా బొల్లా కఠినంగా వ్యవహరించారన్నారు. వినుకొండలో కూటమి ప్రభుత్వానికి చెందిన కొందరు వివాదాస్పద ఆస్తుల్లో జోక్యం చేసుకొని హవా సాగిస్తూ నేతల చేతులు దాటిపోయారన్నారు. టిడిపి రెడ్ బుక్ దాటికి తట్టుకోలేక మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ఏర్పాటుచేసి కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపారన్నారు. పగడాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పట్టణంలో రషీద్ హత్య మొదలుకొని ప్రతి నెలకు ఒక హత్య, వైసిపి వర్గీయులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. శాంతి భద్రతలపై పట్టించుకోవడంలేదని, గ్రామాలలో విపరీతంగా మద్యం బెల్ట్ షాపులు, పట్టణంలో గంజాయి పెరిగిపోయిందని అన్నారు. యూరియా వేల వేల మెట్రిక్ టన్నులు వస్తున్నాయంటూ గాంభీరాలు పలుకుతున్న కూటమి నేతలు మరి రైతులకు అందకుండా అంతా ఎటు పోతుందో వారికే తెలియాలన్నారు. అమ్మి రెడ్డి అంజిరెడ్డి మాట్లాడుతూ నాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి జగన్ మోహన్ రెడ్డి వరకు విద్య, వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, ఇప్పుడు వైద్యం అంత అవినీతిమయంగా మారిందని అన్నారు. 90 ఏళ్ల చరిత్రలో రాష్ట్రంలో 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పడగా, జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పడ్డాయని అందులో 7 మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వచ్చాయని, మిగతా మెడికల్ కాలేజీలకు ఐదువేల కోట్లు నిధులు మంజూరు చేస్తే అవి కూడా పూర్త వుతాయని, ఇదేమి చేయకుండా మెడికల్ కాలే జీలను ప్రైవేటు పరం చేయటం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్య, వైద్యం, రైతు సంక్షేమం నిర్వీర్యమైపోతున్నదని అంజిరెడ్డి అన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర- మాచర్ల : అర్హు లైన ప్రతి పేదవా నికి నివేశ స్థలం తో పాటు ఇంటి నిర్మాణాలను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, ఎంసీపీఐయూ నాయకులు మిద్దెపోగు బాబురావు, మాచవరపు నాగేశ్వరరావు, కోమటి శివయ్య ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ బి.కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ముందుగా సీపీఐ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులెందరు మారినా పేదల పేదల స్థితిగతులు మారటం లేదన్నారు. గృహ నిర్మాణాలకు యోగ్యంగా ఉండే భూములను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన నివేశన స్థలాలు ఉపయోగకరంగా లేవన్నారు. కేవలం నాయకుల జేబులు నింపుకోవడం కోసమే కాలనీలో ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలను ఇవ్వాలన్నారు. అదేవిధంగా టిడ్కో ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 450 అర్జీలను తహసిల్దార్‌కు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరి కిరణ్, వడ్లమాను కోటేశ్వరమ్మ, మేరమ్మ, శాంతమ్మ, రామాంజి, కోటేశ్వరరావు, కృపమ్మ, చిన్న యేసు, చంద్రమ్మ, నాగయ్య, భాగ్యమ్మ, సుగుణ, చంద్రకళ, ప్రభావతి, గాలయ్య, సీత, నేలమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రజల సమస్యలతో పాటు, వారి బాధలు, ఇబ్బందుల పరిష్కారాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుందని, ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉండబట్టే ప్రజలు స్వేచ్ఛా, సంతోషాలతో ప్రశాంతంగా జీవిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఏనాడూ ప్రజల ముఖం చూడటానికి కూడా ఇష్టపడలేదని, వారి సమస్యలు, కష్టాలు వినడం ఇష్టం లేకనే ఆయన ఐదేళ్లపాటు పరదాలు, పోలీసుల చాటునుంచే పాలన సాగించాడన్నారు. సోమవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పట్టణంలోని పేదలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను పాడుపెట్టకుండా లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, లేనిపక్షంలో ఆ ఇళ్లను అర్హులైన ఇతరులకు కేటాయిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని చెప్పారు. తమకు ఇళ్లు ఇప్పించాలని కోరుతూ వచ్చిన అర్జీలపై ప్రత్తిపాటి పై విధంగా స్పందించారు. గ్రామాలు, పట్టణాల్లోని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం త్వరలోనే స్థలాలు కేటాయిస్తుందన్నారు. దీపావళి నాటికి 3 లక్షల గృహ ప్రవేశాలు జరగాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, అధికారులు గృహ ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, వారికి అవసరం లేని ఇళ్లను సద్వినియోగం చేసుకునే ఇతరులకు కేటాయించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య లేదని, వైసీపీ నేతలు కావాలనే లేని సమస్యల్ని ఉన్నట్టుగా చిత్రీకరించి ప్రజల్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

గిరిజన శాఖ మంత్రి రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో గిరిజన ఏకలవ్య బాలికల పాఠశాలలో ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారని,. 40 మంది విద్యార్థులు చికిత్స పొందుతున్నారని, ఇద్దరు విద్యార్థులు మృతి చెందారని, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు. సోమవారం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తాహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై రేప్ చేసినా అధికారులు సకాలంలో స్పందించక పోవడం దారుణమన్నారు. గిరిజన గురుకల పాఠశాలల సమస్యలు పరిష్కరించుటలోను గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి విఫలమయ్యారని, ఆమె తక్షణమే రాజీనామా చేయాలని గిరిజన సమాఖ్య తరుపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలన్నారు. పట్టణ శివారులో గల పురుషోత్తమపట్నంలో గిరిజన గురుకుల పాఠశాల నిర్మాణం కొరకు మండలంలోని కమ్మవారిపాలెం వద్ద సుమారుగా 2.50 ఎకరాలు కేటాయించారని, అందుకు సంబంధించి రూ.4 కోట్లు ప్రణాళికలు రూపొందించారన్నారు. నేటికి ఇంతవరకు నిర్మాణం జరుగలేదన్నారు. ప్రస్తుతం ఉన్న గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థుల మరుగుదొడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆరోపించారు. దీనికి సంబంధించి నిధులు కేటాయించామని చెప్పి ఇంతవరకు మరమ్మతులు చేయించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. గిరిజన గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. తక్షణమే మరుగుదొడ్ల సమస్య లేకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు బి.రాంబాబు నాయక్, గిరిజన నాయకులు పాలపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి శ్రద్ధ చూపాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్‌కు ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 22 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్ట్ తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్‌కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్‌కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల బహూకరణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల జిల్లా స్థాయి బహుకరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు శాసన సభ్యులు డా. బూర్ల రామాంజనేయులు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 5 రాష్ట్ర స్థాయి అవార్డులు, 48 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయన్నారు. స్వచ్ఛ నగర, మండలాలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన వివిధ విభాగాలలో అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ఒక ఉద్యమం లాగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన-హరితహితమైన గుంటూరు జిల్లాను ఆవిష్కృతం చేద్దామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్ర- ఆరోగ్య ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం గొప్ప విషయం అన్నారు. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా 36 లక్షల మరుగుదొడ్లు నిర్మించిన ఘనత ముఖ్య మంత్రిది అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించిన ఘనత కూడా ముఖ్యమంత్రిది అన్నారు. జీవన ప్రమాణాలు పెరగాలని గొప్ప ఆలోచన చేశారని చెప్పారు. ఈ కార్యక్రమానికి రూ. 1.41 లక్షల కోట్లను ప్రధాన మంత్రి వ్యయం చేశారని వివరించారు.

అమ్మవారికి బంగారపు వస్తువులు అందజేత

విశాలాంధ్ర-అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలో కొలువుదీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువుతీరి ఉన్న జ్వాలాముఖి అమ్మవారికి శంకరమంచి రవి శంకర్ శర్మ జ్వాలాముఖి అమ్మవారికి రూ.5 లక్షలు విలువచేసే బంగారపు నాను తాడు, ఇతర వస్తువులు ఆలయ సహాయ కమిషనర్ కె.రేఖకు సోమవారం ఆలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రేఖ శర్మను అభినందించారు.

పోలీస్ స్టేషన్ సమీపంలో పిచ్చి చెట్లు తొలగింపు

విశాలాంధ్ర-తాడేపల్లి : పోలీస్ స్టేషన్ సమీపంలో పెద్దఎత్తున పెరిగిన చెత్తను, పిచ్చి చెట్లను పారిశుధ్య కార్మికులు సోమవారం తొలగించారు. పెద్దఎత్తున ఇక్కడ గడ్డి మొలవడంతో విష కీటకాలు సంచరిస్తున్నాయని స్టేషన్‌కు వివిధ పనుల మీద వచ్చే బాధితులు వాపోతున్నారు. చెట్లు పెరిగి గుబురుగా ఉండటంతో ప్లాస్టిక్ బాటిల్స్ తదితర వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారు. పారిశుధ్య సిబ్బంది ఆ ప్రాంతమంతా శుభ్రం చేయడంతో పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం: కేంద్ర మంత్రి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో భవిష్యత్తులో కూడా భారత రిపబ్లిక్ పార్టీ(ఏ) కలిసి పనిచేస్తుందని కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రామదాస్ అత్వాలే తెలిపారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని రాయల్ కన్వెన్షన్‌లో జరిగిన ఉచిత వినికిడి మిషన్ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆర్‌పిఐ(ఏ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రిపబ్లిక్ పార్టీ బలోపేతం కోసం బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో పార్టీ బలంగా ఎదుగుతోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ రైతులు, దళితులు, గిరిజనులు, యువత అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. అన్ని మతాలను గౌరవిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే పార్టీ రిపబ్లిక్ పార్టీ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని అభినందించారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి విధానాలు ప్రజాభివృద్ధికి దోహదపడుతున్నాయని, భవిష్యత్తులో కూడా ఆర్‌పిఐ పార్టీ కూటమితో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఆర్‌పిఐ పార్టీ కూటమితో కలిసి పనిచేయడం వలన రాష్ట్రంలో అవినీతిపరుడైన జగన్ ప్రభుత్వాన్ని ఓడించగలిగామని, భవిష్యత్తులో కూడా అదే ఐక్యతతో 2029 ఎన్నికల్లో కలిసి గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ జాతీయ మహిళా అధ్యక్షురాలు సీమ అత్వాలే, పార్టీ నాయకులు జాన్ భాస్కర్, పారిశ్రామికవేత్త నన్నపనేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి వినికిడి పరీక్షలు నిర్వహించి పేర్లను నమోదు చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎమ్మెల్సీ అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శాసనమండలి సభ్యులు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయ పర్య వేక్షకులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు గుంటూరులో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో లేళ్ళ అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఉదయం సర్వ మత ప్రార్థనలతో వేడుకలు మొదలయ్యాయి. అనంతరం ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను కట్ చేశారు. వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గెడ్డేటి సురేంద్ర ఆధ్వ ర్యంలో దివ్యాంగులకు దుస్తులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. షేక్ రబ్బానీ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు దువా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), రాష్ట్ర యువజన నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి, వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, పార్టీ నేతలు షేక్ మస్తాన్‌వలి, గులాం రసూల్, బత్తుల దేవానంద్, డాక్టర్ పోలే ముత్యం, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీని వాసరావు, కార్పొరేటర్లు, పార్టీ నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, పాత గుంటూరు, సందివెలుగురోడ్డు, తమ్మారంగారెడ్డి నగర్, ఆర్‌టిసి బస్టాండ్ సమీపమున, డోరు నెం.15-6-213రు కాపురస్తులు చలంకూరి సాంబయ్య గారి కుమారుడు చలంకూరి వెంకటేశ్వర్లు గారి నంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది-

నా క్లయింటు పేరిట గుంటూరు డి, నల్లపాడు సబ్‌డి యిలాకా రావెల గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రావెల గ్రామం బాపతు డి.నెం.57/సి1ఎ1 నందు య.0-73 సెంట్లు భూమి కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటను డి.18-09-2025న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో విక్రయ దస్తావేజు నెం. 13206/2025రుగా రిజిస్టరు కాబడినది. కాగా, సదరు ఆస్తికి చెందిన లింకు దస్తావేజులు అయిన ద.నెం. 66641/2024 (విక్రయ దస్తావేజు - గుంటూరు ఎస్ఆర్‌ఓ) మరియు ద.నెం. 618/2014 (హక్కు విడుదల దస్తావేజు - నల్లపాడు ఎస్ఆర్‌ఓ)లను డి.01-10-2025న నల్లపాడు నుండి గుంటూరు ఆర్‌టిసి ఆఫీసు వద్దకు వెళ్ళుమందుగా నా క్లయింటు పోగొట్టుకున్నారు.

సదరు లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అందజేసి తగిన పారితోషికము పొందగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ 15 రోజులలోగా తెలియజేయగలరు. అట్లుకాక సదరు దస్తావేజులను దుర్వినియోగపరిచిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులుగుదురు.

ఇట్లు
పులివర్తి శ్రీనివాస్, ఎం.ఎ., ఎం.ఎల్., ఎం.ఎల్.ఎం. అడ్వకేట్, చిరునామా: ఆరండల్‌పేట 6/4వ లైను, గుంటూరు, సెల్: 9885652296

ఉత్పత్తి దశలోనే నకిలీ మందులను అడ్డుకోవాలి: శివరామిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కల్తీ మందుల కట్టడిలో ఉదాసీనంగా వ్యవహరిస్తే దేశ పురోగతి ప్రమాదంలో పడుతుందని, ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తూ ఉత్పత్తి దశలోనే వాటిని అడ్డుకోవాలని అవగాహన ఆరోగ్య సభ బృంద సభ్యుల సమావేశంలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. అరండల్‌పేటలోని అవ గాహన సంస్థ కార్యాలయంలో 'నకిలీ మందులు-దేశ విదేశాల్లో మృత్యువు పాలవుతున్న ప్రజలు' అన్న అంశంపై సోమవారం సమావేశం జరిగింది. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ చేవలేని ఔషధ నియంత్రణ విభాగాల పుణ్యమా అని విచ్చలవిడిగా సాగుతున్న నకిలీ మందుల దందాలు ప్రజారోగ్యాన్ని బలి తీసుకుం టూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యాధు లకు స్వాంతన కల్పించాల్సిన ఔషధాల్లో కల్తీలపై తరుచూ కథనాలెన్నో వెలువడుతున్నా, దేశ విదేశా లలో నకిలీ మందుల వల్ల పలువురు చిన్నారులు బలవుతున్నా ప్రభుత్వాలకి ఏమీ పట్టడం లేదని ధ్వజమెత్తారు. తాజాగా దగ్గు మందుల కాటుకు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో పదుల సంఖ్యలో పిల్లలు కడతేరిపోవటం దేశవ్యాప్తంగా కలవరం సృష్టిస్తుందన్నారు. సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఎస్.కృష్ణారావు మాట్లాడుతూ ఇండియాలో లభించే ఔషధాల్లో 25 శాతం నకిలీవేనని గతంలో ఒక అధ్యయనంలో తేలిందని, నిజానికి ప్రస్తుతం పట్టుబడుతున్న వాటితో పోలిస్తే నకిలీల బెడద ఇంకెన్నో రెట్లు అధికంగా ఉంటుందన్నారు. వ్యవస్థాగత లోపాలను సరిచేసి ఈ కల్తీ మందుల వ్యాపారాన్ని అడ్డుకోవాలన్నారు. సమావేశంలో అవగాహన సంస్థ సభ్యులు పి.భావన్నారాయణ, ఆర్.వెంకటరత్నంలు ప్రసంగించారు.

మాచర్ల కేసీపీ సిమెంట్స్‌కు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

విశాలాంధ్ర-మాచర్ల : స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన 2025 స్వచ్ఛత అవార్డుల ప్రధానోత్సవంలో మాచర్ల కేసీపీ సిమెంట్ కర్మాగారంకు జిల్లా స్థాయి అవార్డు దక్కింది. ఈ మేరకు ప్లాంట్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ సోమవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, ఎమ్మెల్యే అరవింద్ బాబు చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కేసీపీ జనరల్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ తమ ప్లాంటుకు జిల్లా స్థాయి స్వచ్ఛత అవార్డు లభించటం సంతోషకరమన్నారు. మన్నికకు మారుపేరుగా నిలిచిన కేసీపీ సిమెంట్‌తో పాటు స్వచ్ఛతను పాటించటంలో కేసీపీ సిబ్బంది, కార్మికులు ముందున్నట్టు ఆయన తెలిపారు. మాచర్ల ప్లాంట్‌కు అవార్డు దక్కడంతో కార్మికులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఒప్పంద కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : ఒప్పంద కార్మికులను తక్షణమే విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని మాచర్ల డివిజన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకుడు బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఒప్పంద కార్మికులకు చెందిన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13న చలో విజయవాడ, 15 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నారు. దాంతో వాటికి సంబంధించిన గోడప్రతులను సోమవారం నారాయణపురంలో ఉన్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయంతో పాటు నడికూడి విద్యుత్ ఉప కేంద్రంలో సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, 2022 పీఆర్సీ ఒప్పందం ప్రకారం 17 నెలలుగా రావాల్సిన ఎరియర్స్‌ను వెంటనే ఇవ్వాలని, జేఎల్ఎం గ్రేడ్-2లకు ఏపీఎస్సీబీ సర్వీసు నిబంధనలను వర్తింపజేయాలని, అర్హులైన ప్రతిఒక్కరికీ పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటన్నింటినీ సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా తగిన న్యాయం చేయాలని సూచించారు. విధిలేని పరిస్థితుల్లోనే ఆందోళనకు పూనుకున్నట్లు, భవిష్యత్తులో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జేఏసీ నేతలు కోటేశ్వరరావు, రామిరెడ్డి, జిలానీ, నాగులుమీరా, కాంట్రాక్టు కార్మికులు సోమవరపు రామ్మోహన్‌రావు, నరేంద్ర కుమార్, గోళ్ళ వెంకట్, సైదమ్మ, పువ్వుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పులిచింతలకు 32,741 క్యూసెక్కుల నీరు విడుదల

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని సత్రశాల వద్ద నున్న నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు రిజర్వాయర్ 3 క్రస్ట్ గేట్లు, రెండు యూనిట్లు ద్వారా విద్యుత్ ఉత్పాదన అనంతరం మొత్తం 32,741 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణ, ఈఈ సుబ్రమణ్యం సోమవారం తెలిపారు. టెయిల్ పాండ్ ప్రాజెక్టు రిజర్వాయర్ 2 క్రస్ట్ గేట్లు 1.5 మీటర్లు, మరో క్రస్ట్ గేట్ 2 మీటర్లు ఎత్తు ఎత్తి 24,116 క్యూసెక్కులు, రెండు యూనిట్ల ద్వారా విద్యుత్పాదన అనంతరం 8.625 క్యూసెక్కులు మొత్తం 32,741 క్యూసెక్కుల వరదనీటిని దిగువనున్న పులిచింతల ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నీటి మట్టం ప్రాజెక్టు 75.50 మీటర్లకు గాను 75.50 మీటర్లకు నీరు చేరుకుందన్నారు. రిజర్వాయర్ గరిష్ట నీటి సామర్థ్యం 7,080 టీఎంసీలకు గాను ప్రస్తుతం 7,080 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. టీఆర్సీ లెవల్ 55.91 మీటర్లకు చేరుకుందన్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ నుంచి 33,211 క్యూసెక్కుల నీరు వస్తుందని, వచ్చే వరదను బట్టి దిగువనున్న పులిచింతలకు నీటిని విడుదల చేస్తామన్నారు.

నానో యూరియా, డీఏపీపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని రైతులకు నానో యూరియా, నానో డీఏపీపై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి కట్టా లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నానో యూరియాను పంటల ఆకులపై పిచికారి చేయడం వలన సాంప్రదాయ యూరియా కన్నా ఎక్కువ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. ఈ యూరియా పర్యావరణహితమైందని, దీనిని వినియోగించడం వలన మొక్కలు పోషకాలను అధికంగా గ్రహిస్తాయన్నారు. నానో, యూరియా, నానో డీఏపీ వాడకం వలన వ్యవసాయ రసాయనాల వినియోగం తగ్గుతుందని రైతులకు రవాణా, నిల్వ, ఖర్చులు కూడా ఆదా అవుతాయన్నారు. ఈ యూరియాను ఉదయం, సాయంత్రం వేళల్లో పిచికారి చేసుకోవాలన్నారు. నానో డీఏపీలో నత్రజని, భాస్వరం ఉంటాయన్నారు. రైతులు ఈ నానో డీఏపీ వినియోగించడం వలన మొక్కలకు అధిక పోషకాలు గ్రహించడంతో పాటు అధిక దిగుబడి వస్తుందని, పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందని, సులువుగా రవాణా, నిల్వ చేసుకోవడం ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. నానో డీఏపీ ద్రవ రూపంలో ఉంటుందని విత్తనాలకు వాడే సమయంలో నానో డీఏపీని విత్తనాలకు పట్టించి నీడలో ఆరబెట్టి ఆపై విత్తుకోవాలన్నారు. నానో డీఏపీని తగినంత నీటిలో కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలని సూచించారు.

సినిమా థియేటర్లలో

టిక్కెట్, క్యాంటీన్ ధరలను అరికట్టాలి

▸ వ్యాపారం చేయండి.. దోపిడీ కాదు

▸ సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరులోని సినిమా థియేటర్లలో క్యాంటీన్ ధరలు, టిక్కెట్ ధరలు అదుపు తప్పి సామాన్య ప్రజలపై భారమైపోయాయని సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ విమర్శించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ థియేటర్ యాజమాన్యాలు ప్రేక్షకులను నిలువు దోపిడీ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. పాప్‌కార్న్, పఫ్, సమోసా, స్వీట్ కార్న్, కేక్స్, కూల్‌డ్రింక్స్, వాటర్ బాటిల్స్ వంటి వస్తువులపై మార్కెట్ రేట్ల కంటే రెండింతలు, మూడింతలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఇలా వసూలు చేయడం అన్యాయమని, ఎవరైనా ప్రశ్నిస్తే థియేటర్ యాజమాన్యం, సిబ్బంది ప్రేక్షకులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌ఎఫ్ ధరలకు మించి వసూలు చేయడం చట్ట విరుద్ధమని, దీనిపై అధికారులు వెంటనే దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. థియేటర్లలో ప్రేక్షకుల సౌకర్యం పేరుతో ప్రేక్షకుల దోపిడీ జరుగుతోందని, సాధారణ కుటుంబాలు సినిమా చూడడం కూడా భారమైపోతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. సినిమా ప్రేక్షకుల హక్కులను కాపాడేలా, క్యాంటీన్ ధరలను నియంత్రించేలా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, ధరల పట్టికలను స్పష్టంగా ప్రదర్శించాలంటూ సీపీఐ నగర సమితి జాయింట్ కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. సినిమా థియేటర్ల యాజమాన్యం ఇంతలా బరితెగించి ప్రవర్తించడానికి థియేటర్లపై ప్రభుత్వ అధికారుల నిఘా లేకపోవడం, తనిఖీలు నిర్వహించకపోవడమే ప్రధాన కారణమని, తక్షణమే అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని సినిమా థియేటర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గౌరీ శంకర్ థియేటర్‌లో ఆదివారం ఒక ప్రేక్షకుడిపై సిబ్బంది దురుసుగా ప్రవర్తించడం, దాడికి ప్రయత్నించడం జరిగిందని బాధితులు సీపీఐ నాయకత్వ దృష్టికి సమస్యను తీసుకురావడం జరిగిందని, గుంటూరు నగరంలో పలు థియేటర్లలో ఇటువంటి వైఖరి సిబ్బంది అలంబిస్తున్నారని, రాబోయే రోజుల్లో తమ వైఖరి మార్చుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనకి సీపీఐ గుంటూరు నగర శ్రేణులు సిద్ధంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, నగర కమిటీ సభ్యులు జంగాల చైతన్య, ధూపాటి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య రక్ష సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం, ఆరోగ్య భద్రత కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, ఆరోగ్య రక్షణ కవచంగా సీఎంఆర్ఎఫ్ ఉపయోగపడుతోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలో లబ్ధిదారులకు రూ.26 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సోమవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో పేద వర్గాల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.5.41 కోట్ల మేర సీఎంఆర్ఎఫ్ నిధులతో ప్రజల ప్రాణాలు కాపాడామని వెల్లడించారు. రాష్ట్రంలో వైద్య రంగానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన పరికరాలు, సిబ్బంది కొరత, సమస్యలపై కొద్ది రోజుల క్రితం ఆరోగ్య శాఖ కమిషనర్‌కు విన్నవించామని వివరించారు. త్వరలోనే జీజీహెచ్‌కు మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వాసుపత్రులను కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా సిద్ధం చేశామని, దీంతో ఓపీ కూడా పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిశీలకులు గంజాం రాఘవేంద్ర, జాగర్లమూడి శ్రీనివాసరావు, గోళ్ళ ప్రభాకర్, మహంకాళి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రతీ అర్జీ పరిశీలించి స్పష్టమైన పరిష్కారం చూపాలని అన్నారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతీ అర్జీని నిర్దేశిత సమయంలో పరిష్కరించాల్సిందే అన్నారు. అర్జీలకు సంబంధించి స్పష్టమైన, వాస్తవ వివరాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు. ప్రీ ఆడిట్ సక్రమంగా చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 220 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా బైక్ దొంగ అరెస్టు

50 బైకులు స్వాధీనం

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బేల్దార్ పనులు చేసుకుంటూ బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.25 లక్షల విలువైన 50 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గుంటూరు పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బైకుల దొంగ అరెస్ట్ గురించి వివరాలను ఎస్పీ వెల్లడించారు. గత కొద్ది రోజులుగా కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్, గుంటగ్రౌండ్, ఇతర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు అందగా చర్యలు తీసుకోవాలని ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరిలను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి నేతృత్వంలో ఎస్సై రమేష్, వారి పోలీస్ బృందం ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్ ప్రాంతాల వద్ద నిఘా పెట్టి పల్నాడు జిల్లా గురజాల మండలం, మాడుగుల రోడ్డు లక్ష్మీ టాకీస్ సెంటర్‌కు చెందిన బొప్పూరి మల్లిఖార్జునరావు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు కనిపెట్టడం జరిగిందన్నారు. అతను మాయబజార్‌లోని గౌరీ శంకర్ థియేటర్ పరిసరాల్లో దొంగిలించిన బైకులు అమ్మడానికి తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా తాగుడుకు బానిసై ఇంట్లో భార్యతో తరచూ గొడవలు జరుగుతూ ఉండేవని, ఈ క్రమంలో ఆరోగ్యం బాగాలేక గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చి ఇక్కడే లాడ్జిలో ఉంటూ బెల్దారు పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో తాగుతూ ఉండేవాడని, వచ్చిన డబ్బులు తాగటానికి సరిపోక, పనులు చేయకుండా తాగడానికి అవసరమైన డబ్బుల కోసం ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పాత బైకులు, అరిగిపోయిన తాళాలు ఉన్న బైకులను మారుతాళాలు ఉపయోగించి దొంగతనం చేస్తూ వాటిని అమ్ముకుంటూ తాగుతుండేవాడని చెప్పాడం జరిగిందన్నారు. అదేవిధంగా పిడుగురాళ్ళ, దాచేపల్లి, మాచర్ల, పాతగుంటూరు, లాలాపేట, అరండల్‌పేట ప్రాంతాల్లో కూడా బైకులు దొంగతనం చేసి తనకు పరిచయస్తులైన గురజాలలోని బైకు మెకానిక్ రాజశేఖర్ అనే అతనికి 15 బైకులు, మహేష్ అనే గొర్రెల కాపరికి 6 బైకులు, సాతులూరుకు చెందిన బేల్దారు మేస్త్రికి 7 బైకులను అమ్మడానికి దాచి పెట్టినట్లు తెలిపాడన్నారు. నిందితుడు తెలిపిన వివరాల ఆధారంగా దొంగిలించిన మొత్తం 50 బైకులు స్వాధీనం చేసుకున్నాని, వాటి విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని తెలిపారు. మొత్తం 50 బైకులలో 37 బైకుల యజమానుల చిరునామాలు గుర్తించబడ్డా యని, 13 బైకుల చిరునామాలు ఇంకా కనుగొనలేదని చెప్పారు. నిందితుడిని పట్టుకోవడంలో దిశానిర్దేశం చేసిన డీఎస్పీ అబ్దుల్ అజీజ్, కృషి చేసిన కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, ఎస్సై రమేష్, క్రైమ్ టీం సిబ్బంది డి.కోటేశ్వరరావు, ఎం.కోటేశ్వర రావు, అనిల్, జానీ బాషా, శ్రీనివాసరావు, దేవభిక్షం, ఎన్ఎస్ఆర్ కోటేశ్వరరావులను ఎస్పీ అభినందించారు.

వాసుబాబుకు ఆదర్శ అధ్యాపక అవార్డు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ అధ్యాపకులు అప్పికట్లవాసుబాబును ఆదివారం "ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం" సందర్భంగా వేములపల్లి మాణిక్యాల రావు ఆదర్శ ఉపాధ్యాయ అవార్డుతో అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ సత్కరించారు. మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సందర్భంగా విద్యాసేవ, కళాసేవ, వేములపల్లి మాణిక్యాలరావు ఆదర్శ అధ్యాపక పురస్కార ప్రధాన కార్యక్రమాన్ని విద్యార్థి వికాస వాహిని ఆధ్వర్యంలో నిర్వహించారు. మచిలీ పట్నంలోనిహిందూ కళాశాల ఎదురుగా గల మహతి లలిత కళా వేదిక పై జరిగిన ఈ కార్యక్రమంలో హాజరైన పలువురు అతిధుల సమక్షంలో సన్మానం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సి పాల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో సహజ అధ్యాపకులు అభినందన నిర్వహించారు.

తోమాటి సుధాకార్‌కు అవార్డు రావడం అభినందనీయమం

విశాలాంధ్ర - గుడివాడ : స్వచ్ఛంద సేవకులు వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఢిల్లీలోని ఆంధ్ర భవన్లో నేషనల్ యంగ్ కమ్యూనిటీ అవార్డుకు ఎంపికైన మాతృ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు తోమాటి సుధాకర్‌ను రాష్ట్ర యునైటెడ్ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదాసు సత్యనారాయణ అధ్వర్యంలో ఘనంగా ఆదివారం రాత్రి పెద్దఎరికిపాడులో ఎడుకేషనల్ సైసైటి ద్వారా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యు.రాంబాబు, నరసింహరావు ,నాగరాజు, జి.వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పీఠం ప్రారంభం - అన్నసమారాధన

విశాలాంధ్ర - విస్సన్నపేట : విస్సన్నపేటలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప పీఠాన్ని భక్తుల ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. స్థానిక శివాలయం, షిర్డీ సాయిబాబా ఆలయాల సమీపంలో నిర్మించిన ఈ పీఠం ప్రారంభం సందర్భంగా పీఠం ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. గ్రామంలోని పలువురు ప్రముఖులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పంట రికార్డుల తనిఖీ, పంట పొలాలు పరిశీలన

విశాలాంధ్ర - తిరువూరు : ఖరీఫ్ సీజన్లో ఆర్. ఎస్. కె సిబ్బంది,వి.ఆర్.ఓలు పంట నమోదు చేసిన రికార్డులలో తనిఖీ కి వచ్చిన కొన్ని రికార్డులను సోమవారం స్థానిక తహసీల్దారు ఎం.ఉదయ భాస్కర్,మండల వ్యవసాయ అధికారి పి.పద్మ వెరిఫికేషన్, పాత తిరువూరు లో పత్తి రికార్డులను పరిశీలించారు. రైతులందరూ ఇంకా ఈ- పంట నమోదు చేయించుకోని వారు ఉంటే అక్టోబర్ 25 వ తేదీ లోపు తప్పనిసరిగా పంట నమోదు చేయించు కోవాలని తెలియచేశారు. రైతులందరూ తాము వేసిన పంటలను ధృవీకరిస్తూ ఈ-పంట ఈ- కే వై సీ, వేలిముద్ర పూర్తి చేసుకోవాలని తెలియచేశారు. రైతులు వేసే పంట వివరాలు ఏ పంట వేస్తున్నారు ఎంత పురుగు మందులు వాడుతున్నారు అని సమగ్రవంతంగా ప్రభుత్వానికి తెలియపరిచే కేవైసీ ద్వారా ఓటీపీ విధానాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని తహశీల్దార్ పంట పొలాల పరిశీల సమయంలో రైతులు తెలుసుకొని ఉండాలి అన్నారు. రైతులకు ఏదైనా విపత్తు జరిగితే పంట నష్ట పరిహారం అందాలన్నా పండిన పంట మార్కెట్లో అమ్మే సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకి ఉపయోగంగా ఉంటుందన్నారు.

ఐలయ్యకు గుర్రం జాషువా పురస్కారం

విశాలాంధ్ర - గుడివాడ : సామాజిక అసమానతలు మీద తనకలాన్ని కరవాలంగా జలిపించి తన రచనల ద్వారా పోరాటం చేసిన సామాజిక యోధుడు గుర్రం జాషువా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ నింపుకొని సాంఘిక అసమానదులపై నిరంతరం పోరాటం చేసినప్పుడే కొంతమేరకు అయిన మార్పు వస్తుందని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ నేలపాటి శామ్యూల్ అన్నారు. సోమవారం స్థానిక ఎన్‌జివోస్ హూంలో తెలుగు భాషా వికాస్ సమిత ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా నేలపాటి సామ్యూల్, భీమేశ్వరాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు వీరవెంకట సత్యనారాయణ(చిన్నా) మాట్లాడుతూ అసమానతులతో అవమానిచారో వారే గండపెండారం జాషువాకు తొడిగి ఘన సన్మానం చేశారన్నారు. అది పాండిత్యానికి నిదర్శనం అన్నారు ఈ సందర్భంగాఉపాధ్యాయుడు పిల్లలమర్రి అనిలేసు (ఐలయ్య)నుగుర్రం జాషువా సాహితీ స్ఫూర్తి పురస్కారం 2025ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష వికాస సమితి సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్, జిల్లా ఎన్జీవో నాయకులు షేక్ ఫరీద్‌బాషా, వివిధ సంఘలకు చెందిన నాయకులు గాదె మోహన్‌బాబు, వెంకటేశ్వర రావు, మోకా మాధవరావు, తిరుపాల్ గుప్తా, చోడవరపు రూప, లంక సురేంద్ర, శకుంతల, రాజకుమారి, అనిల్, లాజర్, శ్రీధర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిరుపేదల జీవనధారణ జీఎస్టీ సంస్కరణ

విశాలాంధ్ర - బంటుమిల్లి : జీఎస్టీ సంస్కరణ బడుగు బలహిన వర్గాల నిరుపేదలకువరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. జగన్ మోహన రావు అన్నారు .స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ శాఖ సారథ్యంలో కళాశాల విద్యా కమిషనర్ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న' సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాల పంపిణీని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్. ఎస్. జగన్ మోహన రావు సొమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ప్రిన్సిపాల్ మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సంస్కరణలతో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయాని తద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని అన్నారు. జీఎస్టీను తగ్గించటం ద్వారా సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఒకపక్క సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ నేడు మరొక పక్క సూపర్ జిఎస్టి సంస్కరణలను తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ శాఖ అధిపతి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఆర్. హిమాలినీదేవి, రామారావు, జ్యోత్స్న తదితర అధ్యాపకులతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చినముత్తేవిలో నాటు ఆవుకు మేలు జాతిగిర్ దూడ జననం

విశాలాంధ్ర - కూచిపూడి : కృష్ణాజిల్లాలోని మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో ఆవు పాడి పరిశ్రమ రైతు, విశ్రాంతి ఉపాధ్యా యుడు, రవి ప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవిని వైద్యాలయం పరిపాలనాధికారి హనుమ కుమార్ కుచెందిన నాటుఆవుకు మేలు జాతి గిర్, ఒంగోలు ఆవు జాతి దూడ సోమవారం జన్మించింది. గుంటూరు లాంపాం ప్రిన్సిపల్. సైంటిస్ట్ డాక్టర్ ఎం. ముత్తారావు పర్యవేక్షణలో పశుగణాభివృద్ధిసంస్థ పశు వైద్యులు డాక్టర్ టి. శ్రీమన్నారాయణ మరియు డా. ఎన్.ఆర్. శ్రీకాంత్ పశు పరిశోధన స్థానం, లాంఫారం, గుంటూరులో గల పిండోత్పత్తి ప్రయోగశాలలో మేలు జాతి గిర్ మరియు ఒంగోలు ఆవు నుండి అండాల సేకరించి వాటిని ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ మేలు జాతి ఆంబోతు వీర్యంతో ఫలదీకరణ చేసే ఏడు రోజులు ప్రయోగశాలలో శాస్త్రీయ విధానములో పిండాలుగా మార్చి ద్రవ నత్రజనిలో భద్రపరిచి క్షేత్రస్థాయిలో ఆవు ఎదకు వచ్చిన ఏడవ రోజు భద్రపరిచిన పిండాన్ని మొవ్వ మండలంలోని భట్లపెనుమర్రు పశువైద్యాధికారి డాక్టర్. బి. విజయ్ కుమార్ రైతు జొన్నలగడ్డ హనుమ కుమార్ కు చెందిన ఆవు గర్భంలో ప్రవేశపెట్టారు. జన్యుపరపద్ధతి ద్వారా ప్రవేశపెట్టిన నాటు ఆవు ద్వారా మేలు రకమైన గీత దూడకు జన్మనిచ్చింది. ఈ విధానంతోసుమారు 50 నుంచి 60 దూడలు పొందవచ్చని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎన్. సిహెచ్. నరసింహులు ఉపసంచాలకులు డాక్టర్ బి నాగభూషణం బాబు ,సహాయ సంచాలకులు డాక్టర్ దివాకర్ సోమవారం అవును పరిశీలించి వివరించారు ఐ వి ఎఫ్ రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా దేశీయ జాతుల పిండాలను ఉత్పత్తి చేసే వాటి పరిరక్షణకు దోహద పడుతుందని తెలిపారు. త్వరలో లింగ నిర్ధారిత పిండంలను కూడా క్షేత్రస్థాయికి సరఫరా చేస్తున్నామనిదీని ద్వారా కేవలం ఐ వి ఎఫ్ ఈ టి ఆడ దూడ మాత్రమే పుడుతుందని వెల్లడిం చారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎన్. సిహెచ్. నరసింహులు అభినందించారు.

కిలారపు రంగ ప్రసాద్‌కు ఘన సత్కారం



విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ నియోజక వర్గ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం జాయింట్ సెక్రెటరీ యోగాంధ్ర అవార్డు గ్రహీత కిలారపు రంగ ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఆదివారం రాత్రి స్థానిక ఏలూరురోడ్‌లోని కృష్ణ మందిరంలో యాదవ సంఘం అధ్యక్షులు డొక్కు రాంబాబు అధ్వర్యంలో స్టేడియం కమిటి జాయింట్ సెక్రటరీగా అనేక సేవలను అందిస్తున్న కిలరాపు రంగప్రసాద్ దంపతులను ముఖ్య అతిధులు యనమల నుగ్గాలమ్మ, కఠారి ఈశ్వర్‌కుమార్ సతీమణి మధురి మలు గజమాలతో ఘనంగా సత్కరించారు. తొలుత నాగవరప్పాడు వంతెన వద్ద ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి ఉరేంగిపుగా శ్రీకృష్ణ మం దిరంలో రంగప్రసాద్‌ను సత్కరించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు లోయ అనంతలక్ష్మి, విగ్నేశ్వర దేవస్థానం ధర్మకర్త లోయ వాసులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గొళ్ళ రామకృష్ణ, వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ అంగడాల సతీష్, వివిధ సంఘల నాయకులు ఆర్వీఎల్ నరసింహారావు. లంకదాసరి ప్రసాద్‌రావు, గొర్ల శీను, కొలుసు శ్రీనివాసరావు, గొరిపర్తి మురళి, లోయ రాజేష్, పెద్దిబోయిన వెంకటేశ్వరరావు, బొమ్మన బోయిన బాలాజీ, కొలుసు సతీష్, కుంభం నాగమణి, అంగడాల వేణు, దారం ఏడుకొండలు, కొలుసు లాల, కంచరపల్లి సుబ్రహ్మణ్యం, నల్లగంచు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : స్థానిక అమరావతిరోడ్డు లోని హిందూ ఫార్మసీ కళాశాలలో భారతీయ బహుళ జాతి ఔషధ తయారీ సంస్థ దివిస్ లాబొరేటరీస్ వారు సోమవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పం దన వచ్చిందని, ఈ ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరై నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం పేర్కొన్నారు. దివిస్ ల్యాబొరేటరీస్ హెచ్ఆర్‌డీ ప్రతినిధి కె.రామకృష్ణ పర్యవేక్షణలో విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో ఎంపిక చేసిన వారందరికీ దివిస్ ల్యాబొరేటరీస్ మేనేజ్‌మెంట్ వారు నెల రోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

విశ్రాంతి హెచ్ఎం కొమ్మారెడ్డి చిన్నపురెడ్డి మృతి

విశాలాంధ్ర - రెంటచింతల : స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల విశ్రాంతి హెచ్ఎం కొమ్మారెడ్డి చిన్నపురెడ్డి(73) సోమవారం మృతిచెందారు. మండల కేంద్రమైన రెంటచింతలకు చెందిన చిన్నపురెడ్డి కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్నారు. మాస్టర్ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రెంట చింతలలోని ఆయన ఇంటికి వెళ్లి నెల 3న పరామర్శించారు. రాయవరం, ఫిరంగి పురం, రెంటచింతల గ్రామాలలో ఉపాధ్యాయునిగా, కొంతకాలం స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిగా 32 సంవత్సరాల పాటు అంకితభావంతో పనిచేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులచేత మంచి మాస్టారుగా పేరు తెచ్చుకున్నారు. చిన్నపురెడ్డి మాస్టర్‌కు భార్య సుశీల, ఇద్దరు కుమారులు ఉన్నారు. మాస్టర్ మృతిపట్ల విశ్రాంతి టీచర్లు తుమ్మా లూర్దు మర్రెడ్డి, డాక్టర్ ఎంబీ చిన్నమ్మ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం

విశాలాంధ్ర - దుగ్గిరాల : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో దుగ్గిరాల ఉత్తమ గ్రామపంచాయతీ గా ఎన్నికయింది. దుగ్గిరాల గ్రామ సర్పంచ్ బి కుషిభాయ్, ఉత్తమ గ్రీన్ అంబాసిడర్‌గా ఎంపిక కాబడిన పోకూరి రూప.గౌరవ గుంటూరు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

బహిరంగ మద్యపానం వద్దు

- జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే మా ప్రథమ కర్తవ్యం
- ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బహిరంగ మద్యపానం వలన ప్రజల స్వేచ్ఛకు, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడమే ముఖ్య లక్ష్యమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఒక ప్రకటనలో అన్నారు. బహిరంగ మద్యపానం వలన శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, మద్యం మత్తులో కొంతమంది ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. గతంలో మద్యం మత్తులో హత్యలు, హత్యాయత్నాలు, గొడవలు, కొట్లాటలు, ఇతర ఘటనలు జరిగిన దాఖలాలు ఎన్నో ఉన్నాయన్నారు. మహిళలు, సామాన్య ప్రజలు స్వేచ్ఛగా సంచరించే విధంగా గుంటూరు పోలీసుల నుంచి ప్రత్యేక భరోసా కల్పిస్తామని చెప్పారు. ఎవరైనా ఎక్కడైనా మద్యం మత్తులో ఇబ్బందులు కలిగిస్తుంటే వెంటనే డయల్ 112కి కాల్ చేసి పోలీస్ వారికి తెలపాలని సూచించారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది బహిరంగ మద్యపానంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న 221 మందిపై 163 కేసులు నమోదు చేశామని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోంటామని తెలిపారు.

సూపర్ సిక్స్ హక్కులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

- జిల్లా ఐక్యవేదిక చైర్మన్ చాంద్‌బాషా

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సూపర్ సిక్స్ హక్కులను వెంటనే అమలు చేయాలని జిల్లా ఐక్యవేదిక చైర్మన్ సయ్యద్ చాంద్‌బాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం అంకమ్మ నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ)గుంటూరు జిల్లా కార్యాలయం నందు జిల్లా ఐక్యవేదిక చైర్మన్ చాంద్‌బాషా పత్రిక ప్రకటన విడుదల చేశారు. చాంద్‌భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు అమలు చేసిన సూపర్ సిక్స్ సంక్షేమ పథ కాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కూడా సూపర్ సిక్స్ హక్కులను అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ వేతన సవరణ కమిటీని వెంటనే నియమించాలని, ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వానికి విన్న వించారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను వెంటనే విడు దల చేయాలని, ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్య చికిత్సను అందించాలన్నారు. వేల కోట్ల పెండింగ్ బకాయిలపై స్పష్టత ఇవ్వాలని, ఉపాధ్యా యులకు, మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న ఉద్యో గులకు యాప్‌ల (ఏపీపీ)భారాన్ని తగ్గించాలని ప్రభు త్వాన్ని కోరారు. సూపర్ సిక్స్ అమలు చేసి ఉద్యోగుల పక్షపాతి ప్రభుత్వంగా ఉండాలని ఉద్యోగులు కోరుకుం టున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాద్రి, నగరశాఖ అధ్యక్షులు నాగేశ్వర రావు, నగరశాఖ కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, నాగరాజు, తాలూకా యూనిట్ అధ్యక్షులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : గుంటూరు నగరంలో రోడ్లు, డ్రైన్లు ఆక్రమణ చేసి మురుగు, వర్షం నీటి పారుదలకు అడ్డుగా ఉన్నవాటిని స్వచ్ఛందంగా తొలగించాలని, లేకుంటే ప్రజా సౌకర్యార్థం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక సిబ్బంది, అధికారులు తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ పట్టాభిపురం మెయిన్ రోడ్, అమరావతి రోడ్, విజయపురి కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ ఆక్రమణలను పరిశీలించి, వాటి తొలగింపునకు ఆక్రమణదారులు, పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. డ్రైన్లపై ఆక్రమణల తొలగింపుపై పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధి కారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రశ్నించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం 202, 137 సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు, 137 శానిటేషన్ కార్యదర్శి క్షేత్ర స్థాయిలో విధుల్లో ఉండకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

వీఆర్ఏల ధర్నాకు అధికారులు సహకరించండి

విశాలాంధ్ర - పెదకూరపాడు : రాష్ట్రవ్యాప్తం గా వీఆర్ఏలు తలపెట్టిన ధర్నాకు అధికారులు సహ కరించాలని వీఆర్ఏల సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్ కోరారు. సోమవారం తహశీల్దార్ ధన లక్ష్మికి వినతిపత్రం అందించారు. 13, 14 తేదీలలో విజయవాడలో దీక్షలు జరుగు తాయని 15న మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వీఆర్ఏలు హాజరుకావాలన్నారు. పెదకూరపాడు మం డల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు బాజీ, సాయిబాబు, రోశయ్య, శ్రీమోను, సీతా రామరాజు పాల్గొన్నారు.

ఉద్యోగులు పోరాటానికి సిద్ధం కావాలి

విశాలాంధ్ర - తాడేపల్లి : విజయవాడలో మంగళవారం జరిగే సమ్మెకు అన్ని ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు హాజరుకావాలని రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు కె.వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తాడేపల్లి గోవర్ధనగిరిలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమాన్ని ఏపీఎన్జీఓ లీడ్ చేయాలని, మేము వారికి మద్దతు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అనేక ఎన్నికల హామీలు ఇచ్చి నేటికి నెరవేర్చలేదని విమర్శించారు. తమ సమస్యల పరిష్కారం కోసం అన్నిరకాల ఉద్యోగులు రోడ్‌పైకి వచ్చి ధర్నాలు చేసినా స్పందించిన పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఉద్యోగులకు కనీసం అపాయింట్‌మెంట్ ఇచ్చి వారితో మాట్లాడడానికి కూడా సుముఖంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్‌గా రావలసిన డీఏలు కూడా ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 4 డీఏలు పెండింగ్ పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 16 నెలల కాలంలో 1వ తారీకు జీతాలు ఇచిన పరిస్థితి లేదని, సచివాలయ ఉద్యోగుల పరిస్థితి మరింత ఘోరంగా ఉందని, వలంటీర్లు చేసే పనిని వారిచేత చేయిస్తున్నారని మండిపడ్డారు. పీ4, సర్వేల పేరుతో మెంటల్‌గా వేధిస్తున్నారని అన్నారు. అప్కోస్‌లో ఉన్న ఉద్యోగులను తొలగించవద్దని కోరారు. విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

100వ రోజుకు చేరిన జంజనం దీక్షలు

విశాలాంధ్ర - తాడికొండ : అమరావతి రాజధాని రైతులకు న్యాయం చేయాలని కోరుతూ నిడుముక్కల గ్రామంలో ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు చేస్తున్న నిరాహార దీక్ష నేటికీ 100వ రోజుకు చేరింది. రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, రెండో విడత భూ సమీ కరణకు వెళ్లేటట్లయితే రైతులకు 1250 గజాలు కమర్షియల్ నాలుగు సెంట్లు రెసిడెన్షియల్ స్థలాలు ఇవ్వాలని ఎకరాకు కోటి చెల్లించాలని కోరారు. అలాగే పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాని కుటుం బానికి నెలకు రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంద రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. భూ సమీకరణ పేరుతో రైతు లను మోసం చేస్తుందని మండిపడ్డారు. భూ సమీకరణపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. రైతుల అభిప్రాయాలను పరిగణ లోకి తీసుకోకుండా భూసేకరణ చేయటం తగదన్నారు. ఇప్పటికే పలు సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ప్రభు త్వ అసమర్థ నిర్ణయాలతో తాడికొండ, అమరావతి, తుళ్లూరు పరిసరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.